1
నవతెలంగాణ
మహబూబ్‌నగర్
ఆదివారం | మార్చి 30, 2025 | www.navatelangana.com

చలివేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-బాలానగర్

ప్రజల కోసం తాగు నీటి సమస్యలను తీర్చేందుకు మార్కెట్ కమిటీ చైర్మన్ అశ్విని ముందుకొచ్చారు. బాలానగర్ ఉమ్మడి మండలం మార్కెట్ కమిటీ చైర్మన్ అశ్విని, వెంకటేశ్వర రెడ్డి, రాజన్న యువసేన ఆధ్వర్యంలో బాలానగర్ మండల కేంద్రంలో సొంత బజారులో శనివారం చలివేంద్రాన్ని ప్రారంభించారు.కార్యక్రమంలో మండల తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, మండల అభివృద్ధి అధికారి అనిల్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కేఎస్ఆర్ వెంకటరెడ్డి. పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

హైకోర్టు న్యాయమూర్తికి స్వాగతం



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

రాష్ట్ర హై కోర్టు న్యాయమూర్తి జస్టిస్ జువ్వాడి శ్రీదేవి శనివారం మహబూబ్‌నగర్‌కు విచ్చేసిన సందర్భంగా అర్ అండ్‌బీ అతిథి గృహంలో జిల్లా ప్రధాన న్యాయ మూర్తి బి.పాపి రెడ్డి,అదనపు జిల్లా న్యాయ మూర్తి ,కె కల్యాణ్ ,చక్రవర్తి,జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,ఎస్పీడి. జానకి,స్థానిక సంస్థల అదనపు శివేంద్ర ప్రతాప్‌లు పుష్పగుచ్చం అంద చేసి స్వాగతం పలికారు.జిల్లా కోర్టు లో డిజిటలై జేషన్ ఆఫ్ రికార్డ్ సెంటర్ ను రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జువ్వాడి శ్రీదేవి ప్రారంభించారు.. అనంతరం న్యాయమూర్తులతో సమావేశం నిర్వహించారు

ఇసుక అనుమతులు రద్దు చేయాలి



- అక్రమ ఇసుక రవాణ చేస్తున్న తహసీల్దారును సస్పెండ్ చేయాలి
- అఖిలపక్ష ఆధ్వర్యంలో ధర్నా

నవతెలంగాణ- మిడ్జిల్

ప్రభుత్వం ఇసుక అనుమతులను రద్దు చేయాలని, అనుమతుల పేరుతో ఇసుకను జిల్లా సరిహద్దులు అధికారులే దగ్గరుండి తరలిస్తున్నారనిఅఖిలపక్ష నాయకులు అన్నారు. అఖిలపక్ష ఆధ్వర్యంలో శనివారం మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జిల్ మండల కేంద్రంలోని కల్వకుర్తి జడ్చర్ల ప్రధాన రహదారిపై ఇసుక టిప్పర్లను అడ్డుకొని ధర్నా చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ మండలంలోని అయ్యవారిపల్లి గ్రామ శివారులోని దుందిబి వాగు నుండి ఇసుకను తరలిస్తున్నారని తెలిపారు. దీంతో భూగర్భ జలాలు అడుగంటిపోయి తాగు, సాగు నీరుకు ఇబ్బందులు ఏర్పడే ప్రమాదం ఉంద న్నారు. గత ప్రభుత్వంలో ప్రభుత్వ పనులకు ఇసుకను తరలిస్తున్నారని రైతులు, గ్రామస్తులు అడ్డుకోవడంతో అధికారులు 100 టిప్పర్ల ఇసుకను సీజ్ చేశారు. ప్రభుత్వ పనులకు, స్థానిక



అవసరాలకే ఇసుక అనుమతి ఇవ్వకుండా వేరే జిల్లాలకు అనుమతులు ఎలా ఇస్తారని మండల రెవెన్యూ అధికారులను ప్రశ్నించారు. మిడ్జిల్ మండలంలో ఇసుక లేక సీసీ రోడ్ల పనులు నిలిచిపోయయన్నారు.దీంతో ఇండ్ల నిర్మాణం కూడా చేసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ ఇసుక తరలిస్తున్న టిప్పర్లను సీజ్ చేయాలని, వెంటనే పోలీస్ స్టేషన్‌కు తరలించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఇసుక మాఫియాకు రెవెన్యూ పోలీస్ యంత్రాంగం కొమ్ము కాయడం ఏమిటని విమర్శించారు. ఇసుక అక్రమ రవాణా చేస్తున్న తహసీల్దారును సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. తహసీల్దార్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం సంఘటన స్థలానికి తహసీల్దార్ యూపీరాజ్ చేరుకొని జిల్లా అధికారుల ఆదేశాల మేరకే ప్రభుత్వ పనులకు ఇసుక అనుమతులు ఇచ్చానని, ఇసుక అక్రమ రవాణా చేస్తలేమని అని చెప్పారు.తరువాత తహసీల్దారును రైతులు అడ్డుకోవడంతో తహసీల్దార్ సంఘటన స్థలం నుంచి వెళ్లిపోయారు. ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు,జడ్చర్ల రూరల్ సీఐ నాగార్జున గౌడ్‌కు సమాచారం తెలపడంతో సీఐ సంఘటన స్థలానికి చేరుకొని రైతులతో మాట్లాడారు. మండల అధికారులపైన అనుమానాలు ఉంటే రాతపూర్వకంగా జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసుకోవా లన్నారు. కానీ రోడ్డుపై ధర్నాలు చేస్తే ప్రజలకు ఇబ్బందులు ఏర్పడతాయని చెప్పారు.అనంతరం ఇసుక టిప్పర్లు వదిలిపెట్టారు.



తెలుగు సంవత్సరాది ఉగాది

ఉగాదిని తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు ఘనంగా జరుపుకుంటారు. ప్రతి ఏటా మార్చి చివర ఏప్రిల్ మాసం ప్రారంభంలో వచ్చే ఉగాది పండగ వసంత రుతువుకు నాంది పలుకుతోంది.మామిడి పువ్వు వేప పూత పసిడి బెల్లం, దర్వాజకు తోరణం వంటి అలంకరణతో గ్రామాలు, పట్టణాలు సుఖ సాంతోషాలతో పండగ జరుపుకుంటారు. పప్పుదినుసులతో పూర్ణం తయారు చేసుకొని చిన్నలు పెద్దలు తేడా లేకుండా పచ్చడిని ఆస్వాదిస్తారు.అందమైన ముగ్గులతో వాకిలి నిండి పరుస్తారు. సాంప్రదాయకంగా వ్యాపారాలు కొత్త షోరూములు, వివిధ రకాల షాపులను ప్రారబింస్తారు. తెలంగాణ వ్యాప్తంగా కవి సమ్మెళనాలు సైతం నిర్వహిస్తారు.

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి



- కులమతాలకతీతంగా జరుపుకునే పండగ
- పండగ నుండే సన్న బియ్యం పంఫిణీ
- ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలపై ఆశలు

తెలంగాణ ప్రభుత్వం సైతం ఇదే రోజు సన్నబియ్యం ఇచ్చే పథకానికి శ్రీకారం చుట్టబోతున్నారు.సన్నబియ్యంతో పాటు మరిన్ని నిత్యవసర వస్తువులను పంపిణీ చేయబోతున్నారు.ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తే తెలంగాణ ప్రభుత్వం మరింత సంఖసంతోషాలతో ఉంటుందని జిల్లా ప్రజలు తెలిపారు.



గ్రామాలల్లో సందడి..

ఉమ్మడి జిల్లాలో ఉగాది పండగ సందర్భంగా సందడి నెలకొన్నది. గ్రామాలల్లో చిన్న పెద్ద తేడా లేకుండా జరుపుకునే ఉగాది రోజు పంచాంగ శ్రవణం చేస్తారు.సాయంకాలం వ్యవసాయ పొలంలోకి పోయి ఖరీఫ్ సాగును ప్రారంభ సూచికంగా పనులు మొదలు పెడతారు. పొలం గట్టు చెట్ల కొమ్మలపై ఉండే పాలపిట్టను దర్శిస్తారు. ఖరీఫ్‌కు ముందు వచ్చే ఈపండగను కుల, మతాల కతీతంగా జరుపుకోవడం విశేషం.

- మన సంస్కృతిని గుర్తు చేసేది మన పండుగలు

ధాన్యం సేకరణకు యంత్రాంగం సన్నద్ధం కావాలి : కలెక్టర్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

2024 -25 యాసంగి రబీ) ధాన్యం మార్కెట్ కు రానున్న నేపథ్యంలో ధాన్యం సేకరణకు పౌరసరఫరాలు, వ్యవసాయ,జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ,సహకార అనుబంధ శాఖలు సంసిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం(లో ఐ.కె.పి ఎ.పి.ఎం.లు,పి. ఏ.సి.ఎస్ కార్యదర్శులు లు,వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శులు లు,మండల వ్యవసాయ అధికారులు,రైస్ మిల్లర్ల తోయాసంగి వరి ధాన్యం కొనుగోలు 2024-25 సన్నాహక, అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో ముఖ్య అతిథి గా పాల్గొన్న జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ ఈ యాసంగి లో వరి పంటకు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు గ్రేడ్ ఏ రకానికి 2320/- రూపాయలు, సాధారణ రకానికి 2,300/- రూపాయల మద్దతు ధరను ప్రకటించాయని, అంతేకాకుండా సన్నధాన్యానికి ప్రోత్సాహకంగా క్వింటాల్ కు 500 /-రూపాయలు బోనస్ ప్రకటించడం జరిగిందని తెలిపారు. ఈ సంవత్సరం రబీలో జిల్లా వ్యాప్తంగా ఒక లక్ష 25 వేల ఎకరాల్లో సాగయ్యిందని, 3 లక్షల ఒక వేయి 748 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం జిల్లాలో ఉత్పత్తి అయ్యే అవకాశం ఉందని అంచనా వేసినట్లు తెలిపారు. మార్కెట్ కు 2 లక్షల 86 వేల 660 మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉన్నట్లు అంచనా వేయడం



జరిగిందని, ఇందులో మిల్లర్లు 1,38,804 మెట్రిక్ టన్నులు ,సివిల్ సప్లైస్ కార్పోరేషన్ ద్వారా 1,47,856 మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు.

ఈ సంవత్సరం ఖరీఫ్ లో 176 కొనుగోలు కేంద్రాల ద్వారా 91885 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు.సన్న ధాన్యం కు 31 కోట్ల రూ.లు బోనస్ రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసినట్లు వెల్లడించారు. ఈ రబీ లో వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేం దుకుగాను ప్రభుత్వ ఆదేశాల ననుసరించి ఐ.కె.పి. ద్వారా ఎక్కువ కేంద్రాలు ఏర్పాటు చేయ నున్నట్లు తెలిపారు .ఏప్రిల్ మొదటివారం లో ధాన్యం రాక ననుసరించి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని ఆమె సూచించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు మాట్లాడుతూ ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో, అవసరమైన ఫ్లెక్సీ బ్యానర్, ధాన్యం కొనుగోలుకు సంబంధించిన ప్రచార సామాగ్రి, హామాలి అన్నింటిని సిద్ధం చేసుకోవాలని తెలిపారు. హర్వెస్టర్ లు 18-20 వేగంతో పని చేసేలా చూడాలని, ఏ గ్రామం లో ఏ పొలంలో వరి కోతలు చేయాలి వ్యవసాయ అధికా రులు అవగాహన కలిగించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా పౌరసరఫరాల మేనేజర్ రవినాయక్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి వెంకటేష్,జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్ డిసిఓ శంకరాచారి,,డిఆర్డిఓ నర్సింహులు , జిల్లా మార్కెటింగ్ అధికారి బాల మణి,లీగల్ మెట్రాలజీ అధికారి రవీందర్అధికారులు తదితరులు వారి శాఖల ద్వారా నిర్వర్తించే విధులపై వివరించారు. ఈ సమావేశానికి జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్ష ,కార్యదర్శులు, ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు,సిబ్బంది హాజరయ్యారు

నేడు పాలమూరు ఉగాది ఉత్సవాలు

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ప్రపంచ దేశాల సంస్కృతి కి భిన్నంగా మనం కుటుంబ సభ్యులతో కలిసి చేసుకునే పండుగల సంస్కృతి ఎంతో గొప్పదని సుద్దాల హనుమంతు సాంస్కృతిక వేదిక గౌరవ అధ్యక్షులు డాక్టర్ మధుసూదన్ రెడ్డి జిల్లా అధ్యక్షులు బెక్కం జనార్ధన్ అన్నారు. శనివారం సుశ్రుత ప్రజా వైద్యశాల లో విలేకరులతో మాట్లాడుతూ మన ప్రజలు మన మన సాంప్రదాయాల చేసే విధంగా నిర్వహించుకుని కొత్త ఏడాది ఉగాది పండుగ సందర్భంగా ఆదివారం పాలమూరు ఉగాది ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు.గత నెలలోనే ఈ వేదిక ద్వారా పాలన జూనియర్ కళాశాల లో ఉత్సవాలు నిర్వహిస్తే దాదాపు 1000 మంది కళాకారులు తమ ప్రతిభను ప్రదర్శించిన విషయం గుర్తు చేశారు. మరొక్కసారి ఈ ఉగాది పండుగ ని పురస్కరించుకొని మన సాంప్రదాయ పద్ధతులు ,మన అభిరుచులు ,మన సంస్కృతిలో ప్రజలకు తెలియజేసేందుకు అంబేద్కర్ కళా భవనంలో ఆదివారం సాయంకాలం 5 గంటలకు పాలమూరు ఉగాది ఉత్సవాలు నిర్వహిస్తున్న వారు వెల్లడించారు. ఈ ఉత్సవాలలో జానపద నృత్యం ,శాస్త్రీయ నృత్యం, కోలాటం, జానపద పాటలు, సినీ పాటలు కవి సమ్మేళనం,డాన్సులు,ఆటపాటలు ఉంటాయని వెల్లడించారు. మన సాంస్కృతిసాంప్రదాయాల పైన ప్రపంచ దేశాల దాడులను తిప్పి కొట్టేందుకు ఈ వేదిక ఒక సువర్ణ అవకాశమని తెలిపారు. పాలమూరు జిల్లా అంటేనే ఆటపాటలకు నిలయమని మరొక్కసారి గుర్తు చేద్దామని తెలిపారు.ఈ ఉత్సవాలలో సీనియర్ కళాకారులను సన్మానిస్తామని వెల్లడించారు.ముఖ్య అతిథులుగా రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్



,మూడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ ,ఇతర ప్రముఖులు పాల్గొంటారని వెల్లడించారు. ఈ విలేకరుల సమావేశంలో ఎం కుర్మయ్య పాల్గొన్నారు.

ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు



నవతెలంగాణ జడ్చర్ల

జడ్చర్ల మండలం నసల్లాబాద్ గ్రామంలో మైనార్టీ సోదరులకు రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.కులమత బేధాలు లేకుండా అందరూ అన్నదమ్ములు వలె కలిసి ఉండాలన్నారు. హిందూ ముస్లిం భాయి భాయి అదే విధంగా ఉండాలి అన్నారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ కోడగల్ యాదయ్య, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రఘుపతి రెడ్డి, హఫీజ్ రహమాన్, సయ్యద్, మునావర్,దానిష్, ఇంతియాజ్, బాబా ,శ్రీనివాస్, మాసి గ్రామ మైనార్టీ సోదరులు,అయా పార్టీల నాయకులు వివిధ సంఘాల నాయకులు,గ్రామస్తులు, యువజనులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

- మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు బాలముకుందం

నవ తెలంగాణ -మహమ్మదాబాద్

పరిగి ఎమ్మెల్యేగా గెలిచిన రామ్మోహన్ రెడ్డికి రేవంత్ రెడ్డి క్యాబినెట్ లో మంత్రి పదవి ఇవ్వాలని మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు బాలముకుందం అన్నారు. శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు.నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉండుకుంటూ నియోజక వర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నారు. రామ్మోహన్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తే నియోజక వర్గం మరింత అభివృద్ధి చెందుత ంద న్నారు.నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కష్టాల్లో ఉన్న ఇతర పార్టీలోకి వెళ్ల కుండా పార్టీ కోసం పని చేశారని గుర్తు చేశారు.



జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

- జిల్లా ఎస్పీ డి. జానకీ



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

విశ్వవాసు నామ కొత్త సంవత్సర ప్రారంభోత్సవం మాత్రమే కాకుండా, నూతన ఆశయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. ఈ పండుగ ప్రతి ఇంటా ఆనందం, శాంతి, సిరిసంపద నింపాలి అని ఉగాది పండుగ శుభాకాంక్షలు జిల్లా ఎస్పీడీ జానకి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జీవితంలో తీపి-చేదుల సమ్మేళనం సహజమన్నా, అవన్నీ మన అభివృద్ధికి పునాదులుగా నిలవాలని కోరారు. కుటుంబ సభ్యులు, బంధు మిత్రులతో ఉత్సాహంగా పండుగను జరుపుకోవాలని సూచించారు. రైతన్నలకు సంపన్నమైన ఫలితాలు దక్కి, రాష్ట్రం వ్యవసాయాభివృద్ధిలో ముందంజ వహించాలని ఆకాంక్షిస్తూ, పండుగను శాంతియుతంగా, భద్రతతో జరుపుకోవడానికి పోలీసు శాఖ అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రజల భద్రత కోసం పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి పూర్తి అప్రమత్తంగా వ్యవహరిస్తామని వెల్లడించారు.

జై బాపు జై భీం జై సంవిధాన్‌ను విజయవంతం చేయాలి : టీజీఎంఎఫ్‌సి చైర్మన్

నవ తెలంగాణ మహబూబ్ నగర్

జై బాపు జై భీం జై సంవిధాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పిలుపునిచ్చారు. జై బాపు జైభీం జైసంవిధాన్ కార్యక్రమాన్ని పురస్కరించుకుని శనివారం పార్టీ కార్యాలయంలో పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఏఐసిసి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న జై బాపు జై భీం జై సంవిధాన్ కార్యక్రమ ఉద్దేశాన్ని ప్రతి గ్రామంలో ప్రజలకు వివరించాలన్నారు.ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఈ కార్యక్రమంలో తప్పకుండా పాల్గొనాలని ఆయన సూచించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లి వివరించాలన్నారు. ముఖ్య నాయకులు గ్రామంలో అందరిని కలుపుకొని ముందుకు పోవాలని ఆయన చెప్పారు. ప్రజా ప్రభుత్వం అందిస్తున్న పలు సంక్షేమ పథకాలు రైతు రుణమాఫీ, రైతు బంధు, ఇందిరమ్మ



ఆత్మీయ భరోసా, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఉచిత విద్యుత్తు , ఇందిరమ్మ ఇండ్లు గురించి ప్రజలకు వివరించాలన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు పాఠశాలను నిర్వీర్యం చేస్తే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రభుత్వ పాఠశాలలో అన్ని మౌలిక వసతులను కల్పించడం జరిగిందని ఆయన తెలిపారు. ఇలాంటి విషయాలను ప్రజలకు అర్థం అయ్యే విధంగా వివరించాలని ఆయన సూచించారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన కాంగ్రెస్ పార్టీ మనదని, అలాంటి పార్టీలో మనందరం సభ్యులుగా ఉన్నామని అది మన అదృష్టంగా భావించాలన్నారు. ప్రతి ఒక్కరూ అందరినీ కలుపుకొని ప్రజల అభీష్టం మేరకు పనిచేసి, ప్రజల మనసును గెలవాలని గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు కానీ సమస్యలు కానీ మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా తన దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి జహీర్ అక్తర్,మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్,సీనియర్ నాయకులు ఎస్ పి వెంకటేష్ ,డీసీసీ జనరల్ సెక్రెటరీ అబ్దుల్ సీరాజ్ ఖాద్రి,ఎస్సీ సెల్ డిస్ట్రిక్ ప్రెసిడెంట్ సాయి బాబా, మైనారిటీ డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ ఫయాజ్ ,ఐఎన్‌టియుసి అధ్యక్షులు రాములు యాదవ్,టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మత్ అలి సీనియర్ నాయకులు,మాజీ కౌన్సిలర్లు ,యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంత రోడ్లకు రూ.11.44 కోట్లు : ఎమ్మెల్యే

నవతెలంగాణ- వనపర్తి

వనపర్తి నియోజకవర్గంలోని పలు గ్రామాలకు అనుసంధానంగా ఉన్న రోడ్ల అత్యవసర నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం హెచ్ఏఎం పథకం నుంచి ఆర్అండ్బీ పంచాయతీరాజ్ శాఖల ద్వారా రూ.11.44 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖిల్లాఘణపురం నుంచి మహ్మద్హుస్సేన్ పల్లి రహదారి నిర్వహణ కోసం రూ.1కోటి, పెద్దమందడి మండలం వెల్టూర్ జాతీయ రహదారి నుంచి గట్లఖానాపురం, సోళీపురం వరకు రూ.2.51 కోట్లు , గోపాల్పేట మండలం పీడబ్ల్యూడీ రోడ్డు నుంచి, జడ్పీ రోడ్డు వరకు వయా పొలికెపహాడ్కు రూ.1.51 కోట్లు, చిట్యాల గ్రామం నుంచి చిట్యాల తండా వరకు రూ.92 లక్షలు, రేవల్లి మండలం నాగపూర్ లూప్ రోడ్ నుంచి నాగపూర్ వరకు రూ.1.50 కోట్లు, ఖిల్లా గణపురం ఆర్ అండ్ బి రోడ్డు నుంచి వయా సోళీపూర్, ఉప్పరపల్లి, సురాయపల్లి, జగ్గయ్యపల్లి, సుంకరయ్య పల్లి, కందూరు వరకు రూ.1.50 కోట్లు , ఖిల్లా ఘనపురం మండలం సూరాయపల్లి బ్రాంచ్ రోడ్ నుంచి సూరాయపల్లి గ్రామం వరకు రూ.80 లక్షలు, వనపర్తి నుంచి పెబ్బేరు రోడ్డుకు రూ.70 లక్షలు, వనపర్తి నుంచి వయా చిట్యాల బుద్ధారం రోడ్డు వరకు రూ.30 లక్షలు, గోపాల్పేట్ నాగర్కర్నూల్ వయా పోలికేపహాడ్ రోడ్డుకు రూ.70 లక్షలు మంజూరైనట్లు పేర్కొన్నారు.

రాజీవ్ యువ వికాసాన్ని సద్వినియోగం చేసుకోండి

నవతెలంగాణ -వీపనగండ్ల



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యువతీ యువకుల ఉపాధి కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస్ పథకాన్ని సద్వినియోగించుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డాక్టర్ గోదాల బీరయ్య యాదవ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా అన్ని కులాల వారికి స్వయం ఉపాధి కల్పించేందుకు రూ.4 లక్షల వరకు ఆర్థిక సాయం అందజేయనుందని తెలిపారు. అర్హత గల యువతీ యువకులు ఏప్రిల్ 5వ తేదీ లోపు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల ఒక్కొక్కటిగా అమలు చేస్తోందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని అమలు చేయలేదన్నారు. ఉగాది రోజు రేషన్ షాపుల ద్వారా ప్రజలకు సన్నబియ్యం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు.

పాఠశాల ఆవరణలోకి మురుగునీరు: ఎస్ఎఫ్ఐ



పాఠశాల ఆవరణను పరిశీలిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

నవతెలంగాణ- పాన్గల్

మండల పరిధిలోని రేమద్దుల గ్రామంలోని పాఠశాలలోకి మురుగునీరు చేరడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఎస్ఎఫ్ఐ గ్రామ కార్యదర్శి కుమార్ అన్నారు. శనివారం ఆయన స్థానిక నాయకులతో కలసి పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలోని జడ్పీహెచ్ఎస్లో మురుగనీరు వచ్చి దుర్వాసన వెదజల్లుతోందన్నారు. మురుగునీరు చేరడంతో దోమలు అధికమై విద్యార్థులు అనారోగ్యం బారిన పడుతున్నారన్నారు. ఈ సమస్యపై అనేకసార్లు గ్రామపంచాయతీ అధికారులు, ప్రజాప్రతినిధులకు విన్న వించినా పట్టించుకోవడం లేదన్నారు లేదన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పాఠశాల ఆవరణలోకి మురుగునీరు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. లేకుంటే జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేష్, స్కూల్ కమిటీ నాయకులు చరణ్, భాస్కర్, ధరణి, అమృత, సిరి, చందన తదితరులు పాల్గొన్నారు.

అలహాబాద్ హైకోర్టు తీర్పుపై స్టే హర్షనీయం

- రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చిన్నమ్మ



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న చిన్నమ్మ తామస్

నవతెలంగాణ-వనపర్తి

11 ఏళ్ల చిన్నారిపై లైంగిక దాడిపై అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన వివాదాస్పద తీర్పుపై సుప్రీంకోర్టు స్టే విధించడం హర్షనీయమని రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చిన్నమ్మ తామస్ అన్నారు. శనివారం ఆర్డీఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ అలహాబాద్ హైకోర్టు తీర్పుపై జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ అల యన్స్ (జేఆర్సి) స్పెషల్ లీవ్ పిటిషన్ను దాఖలు చేయగా సుప్రీంకోర్టు బాధితురాలి తరపున వాదించేందుకు అమికస్ క్యూరీగా అనుమతిచ్చిందని తెలిపారు. బాలల రక్షణ, బాలల హక్కుల కోసం దేశంలోని 416 జిల్లాల్లో జేఆర్సీ పనిచేస్తుందన్నారు. బాలల హక్కుల పరిరక్షణ కోసం పనిచేస్తున్న రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వనపర్తి, జోగులాంబ గద్వాల, మహబూబ్నగర్ జిల్లాల్లో జేఆర్సీకి భాగస్వామిగా పని చేస్తుందన్నారు. దేశంలో ఏ చిన్నారి అన్యాయానికి గురైనా వారికి అండగా జేఆర్సి నిలుస్తుందని ఆమె తెలిపారు.

సీజ్ చేసిన ఇసుక వేలం



వేలం నిర్వహిస్తున్న అధికారులు

నవతెలంగాణ-మదనాపురం

మదనాపురం మండలం గోవిందహళ్లి గ్రామంలో అధికారులు సీజ్ చేసిన ఇసుక నిలువలను శనివారం వేలం వేసినట్లు తహసీల్దార్ అబ్రహాం లింకన్ తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశంతో 32 ట్రిప్పుల ఇసుక డంప్ను బహిరంగ వేలం వేయగా గాయత్రి మణి ఆర్ఎంసి యజమాని రవికుమార్ రెడ్డి రూ.57 వేలకు దక్కించుకున్నట్లు తెలిపారు. వేలంలో ఆర్ఐ రాజేశ్వరి, మండలంలోని ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

నిధుల మంజూరుపై హర్షం

నవతెలంగాణ-పెబ్బేరు

పెబ్బేరు -వనపర్తి రోడ్డు నిర్మాణం కోసం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి రూ.70 లక్షల నిధులు మంజూరు చేసినట్లు జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పెబ్బేరు వనపర్తి దారిలో నాచ హళ్లి నుండి వనపర్తి వరకు రోడ్డు నిర్మాణం కోసం ఈ నిధులు మంజూరయ్యాయన్నారు. నిధుల మంజూరుకు ప్రత్యేక చొరవ చూపిన ఎమ్మెల్యేకు పెబ్బేరు పట్టణ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నామని అక్కి శ్రీనివాస్ గౌడ్, పెబ్బేర్ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, కాంగ్రెస్ నాయకులు సురేందర్ గౌడ్, బుర్రమోని రాములు, వినయ్ కుమార్,రణదిర్ రెడ్డి పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించుకున్న పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసిందని అందుకు పెబ్బేరు పట్టణ ప్రజలు ఎమ్మెల్యేకు రుణపడి ఉంటారన్నారు.

అక్సా మజీద్ పెద్దలకు సన్మానం



నవతెలంగాణ-వనపర్తి

రంజాన్ సందర్భంగా 28వ వార్డు వెంగళరావు కాలనీలోని అక్సా మసీద్ పెద్దలను శనివారం మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్ శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డులోని ప్రతి ముస్లిం ఇంటికి తిరిగి ఉపవాస దీక్ష విరమించడానికి పండ్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఇఫ్తార్ విందులో భాగమైతున్నందుకు సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బురాన్, అబ్దుల్ జబ్బర్, జానీబాయ్, అబ్దుల్ హనాన్, అజార్, జహీర్, మక్సూద్, బేగ్, వెంకటేశ్వర్లు, గౌనికాడి యాదయ్య, బొడ్డుపల్లి సతీష్, గంధం భరత్, శివకుమార్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

నమ్మిన సిద్ధాంతం కోసం పని చేసిన వ్యక్తి

- కమ్యూనిస్టు నాయకుడు రాములు వర్ధంతి సభలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు



వర్ధంతి సభలో మాట్లాడుతున్న పుట్టా ఆంజనేయులు

నవతెలంగాణ -వనపర్తి

నమ్మిన సిద్ధాంతం కోసం నిరంతరం శ్రమిస్తూ ఆచరణ రూపకంగా అచంచల విశ్వాసంతో ముందుకు సాగిన గొప్ప ఉపాధ్యాయుడు, కమ్యూనిస్టు నాయకుడు ఎం. రాములు అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పుట్టా ఆంజనేయులు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి.జబ్బార్ అన్నారు. శనివారం సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సీఐటీయూ జిల్లా కార్యాలయంలో ఎం.రాములు ప్రథమ వర్ధంతి సభ నిర్వహించారు. పట్టణ కార్యదర్శి ఎం. పరమేశ్వర చారి అధ్యక్షతన నిర్వహించిన ఈ సభకు వారు ముఖ్య అతిథులుగా హాజరై పార్టీ కార్యకర్తలతో కలిసి రాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాములు విద్యార్థి దశనుంటే ఎర్రజెండా బాట పట్టారన్నారు. ఎస్ఎఫ్ఐలో పనిచేసిన ఆయన ఉపాధ్యాయ వృత్తి చేపట్టిన తర్వాత యూటీఎఫ్లో, సైన్స్ ఉద్యమంలో, కార్మిక ఉద్యమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడిగా క్రియాశీలక పాత్ర పోషించారని అన్నారు. ఆయన నమ్మిన సిద్ధాంతం పై అచంచల విశ్వాసంతో పాటు సిద్ధాంతాన్ని అధ్యయనం చేసి పది మందికి విద్యనందించారన్నారు. మార్క్సిజాన్ని అందించడం కూడా అదే పద్ధతుల్లో ప్రయత్నం చేశారని ఆయన శాస్త్రీయ అవగాహన క్లాసులు గాని, కుల, మతతత్వం అంశాలపై, ప్రపంచం మొత్తాని విశ్లేసిస్తూ రాజకీయ భౌగోళికాంశాలను సులభంగా వివరించే వ్యక్తి రాములు అని కొనియాడారు. అంతర్జాతీయంగా కమ్యూనిస్టులు బలపడుతున్న స్థితిగతులను ఎప్పటికప్పుడు అధ్యాయం చేసి కార్యకర్తలకు తెలియజేసే వారన్నారు. ఆయన సొంత గ్రామం బొల్లారం అయినా ఉపాధ్యాయుడిగా షాద్నగర్, పానగల్లు మండలం షాగాపూర్, రాజనగరం, వనపర్తి తదితర ప్రాంతాల్లో పనిచేసి విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడమే కాకుండా ఉద్యమ బాట పట్టించిన నాయకుడని కొనియాడారు. నేడు చంద్రబాబు నాయుడు గారు ఇసాలకు కాలం చెల్లింది అంటే 30 ఏళ్లకు కమ్యూనిస్టు నాయకుడు కునంనేని సాంబశివరావు ఒప్పుకున్నా రని ఆయన ఏఉద్దేశంతో అన్నారో కానీ ఇజాలకు కాలం చెల్లలేదు, సిద్ధాంతాలకు కాలం చెల్ల లేదన్నారు. అదే నిజమైతే 2024 నవంబర్లో శ్రీలంకలో కమ్యూ నిస్టులు ఎందుకు గెలిచారు. ఇటీ వల కాలంలో లాటిన్ అమెరికా దేశాల్లో కమ్యూనిస్టులు ఎందుకు గెలుస్తున్నారు. సోషలిస్టు దేశాలు స్థిరంగా అభివృద్ధి చెందుతూ ఎందుకు ముందుకు పోతున్నాయి. అసమానతలు లేని రాజ్యాలను ఎందుకు నిర్మిస్తున్నాయి. పెట్టుబడిదారీ సమాజం సంక్షోభల మారి కాబట్టి 2008 నుంచి సంక్షోభంలో కొట్టుమిట్టాడుతుందన్నారు. ప్రపంచ పెట్టుబడుదారి దేశాలంతా నిరుద్యోగం, దారిద్రం, ఆకలి చావులు పెరిగాయన్నారు. ఆర్థిక అసమానతలు పెరిగినా కానీ ఈ ఎర్రజెండా నాయకత్వంలో ఉన్న దేశాల్లో సమానత్వం ఎందుకు వస్తుందన్నారు. రాములు చూపిన బాట శాస్త్రీ య ఏమైందని. ఆయన సిద్ధాం తాలను అమలు చేస్తూ పార్టీని బలోపేతం చేయడమే ఆయ నకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి.బాల్రెడ్డి, ఏ.లక్ష్మి, ఎం. రాజు, పట్టణ నాయకులు జి. బాలస్వామి, జి.మదన్, నాయకులు ఎం. ఆంజనేయులు, ఉమా, సాయిలీల, జి.బాలరాజు, నందిమల్ల రాములు, రత్నయ్య, బి.కురుమయ్య, జి.భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



రాములు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

ప్రభుత్వ ఉద్యోగులు నిబద్ధతతో పనిచేయాలి

- కలెక్టర్ ఆదర్శ్ సురభి



శ్రీకాంతారావు దంపతులను సన్మానిస్తున్న కలెక్టర్, అదనపు కలెక్టర్లు

నవతెలంగాణ- వనపర్తి

ప్రజాసేవ చేసే భాగ్యం పొందిన ప్రభుత్వ ఉద్యోగులు నిబద్ధతతో పనిచేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. శనివారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా రెవెన్యూ విభాగం ఐ సెక్షన్ సూపరింటెండెంట్గా విధులు నిర్వహిస్తున్న బక్షి శ్రీకాంతరావు ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్తో పాటు అదనపు కలెక్టర్లు జి.వెంకటేశ్వర్లు, యాదయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు శ్రీకాంతరావు దంపతులను తోటి ఉద్యోగులు, కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగం పొంది ప్రజాసేవ చేసే అదృష్టం అందరికి ఉండదని, ఆ అవకాశం దక్కిన వారు దాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. శ్రీకాంతరావు క్రమశిక్షణ, నిబద్ధత, అంకిత భావంతో విధులు నిర్వర్తించారన్నారు. శ్రీకాంతరావు నుంచి వచ్చే ఫైల్ ఏదైనా తెలుగు భాషలో స్పష్టంగా ఉంటుందని, మంచి నైపుణ్యత, అనుభవం కలిగిన ఉద్యోగి అని కొనియాడారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా అర్జీ ఇవ్వడానికి వచ్చే వారితో ఆయన ఎంతో మర్యాద పూర్వకంగా నడుచుకుంటూ, సమస్య పరిష్కారానికి కృషి చేస్తారని చెప్పారు. అలాంటి వ్యక్తి ఉద్యోగ విరమణ పొందుతుండడం బాధగానే ఉందన్నారు. శ్రీకాంతరావు ఉద్యోగ విరమణ అనంతరం జీవితాన్ని ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శ్రీకాంతరావు మృదుస్వభావి అని, పనిని ఎంతో పద్ధతిగా చేస్తారని కొనియాడారు. అదనపు కలెక్టర్ యాదయ్య మాట్లాడుతూ శ్రీకాంత రావు సమయపాలన కలిగిన వ్యక్తి అని, ఉద్యోగ విరమణ సందర్భంగా ఆయనకు అభినందనలు తెలియజేస్తున్నానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏవో భాను ప్రకాష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, శ్రీకాంత్ రావు సన్నిహితులు, సహోద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

బుద్ధి కుశలతతో లక్ష్యాలు సాధించొచ్చు

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత



సదస్సులో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి

నవతెలంగాణ-వనపర్తి

బుద్ధి కుశలతతో జీవిత లక్ష్యాలను సాధించొచ్చని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.ఆర్.సునీత అన్నారు. వనపర్తి మండల కేంద్రంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నెల రోజుల పాటు నిర్వహించిన ఆత్మరక్షణ విద్య శిక్షణ ముగింపు కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు సమాజంలోని మంచిని గ్రహించి చెడును విస్మరించాల, తల్లిదండ్రులు, గురువులు, పెద్దలను గౌరవించాలని సూచించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి వి.రజని మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న అఘాయిత్యాలను ఎదుర్కోవడానికి ఆడపిల్లలు, మహిళలు ఆత్మరక్షణ విద్య నేర్చుకోవాలని సూచించారు. శిక్షణలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సఖి లీగల్ కౌన్సిల్ డి.కృష్ణయ్య, కరాటే మాస్టర్ శేఖర్, శివ, ఉపాధ్యాయులు నూర్జహాన్ తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ యువ వికాస్ దరఖాస్తు గడువు పొడిగించాలి : సీపీఐ



నవతెలంగాణ -వనపర్తి

రాజీవ్ యువ వికాస్ పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు ఎమ్మార్వో ఆఫీసుల్లో ఇన్కం, క్యాస్ట్ సర్టిఫికెట్ల జారీలో జాప్యం, పండగ సెలవుల కారణంగా గడువును పొడిగించాలని సీపీఐ వనపర్తి పట్టణ కార్యదర్శి రమేష్ కోరారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. యువత స్వయం ఉపాధికి యువ వికాస పథకం ప్రభుత్వం ప్రవేశపెట్టడం హర్షణీయమన్నారు. అయితే దరఖాస్తుకు చివరి గడువు ఏప్రిల్ 5వ తేదీ పెట్టారన్నారు. యువ వికాస పథకానికి దరఖాస్తు చేసే అభ్యర్థులు, రేషన్ కార్డ్ లేదా ఆదాయం సర్టిఫికెట్ జత చేయాలని ప్రభుత్వం నిబంధన పెట్టిందన్నారు. కొత్త రేషన్ కార్డులను ఇవ్వని కారణంగా చాలామంది అభ్యర్థులకు రేషన్ కార్డులు లేవన్నారు. ఆదాయం సర్టిఫికెట్ ఎమ్మార్వో ఆఫీస్ నుంచి తీసుకోవాలని, సాంకేతిక కారణం వల్ల వనపర్తి ఎమ్మార్వో ఆఫీస్లో ప్రభుత్వ సైట్ పనిచేయక సకాలంలో సర్టిఫికెట్లు ఇవ్వటం లేదన్నారు. వనపర్తి ఎమ్మార్వో ఆఫీస్ లో గత మూడు రోజులుగా సైట్ పనిచేయక వెయ్యి దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయన్నారు. తాసిల్దార్ను సంప్రదిస్తే రాష్ట్రవ్యాప్తంగా సైట్ సమస్య ఉందని చెబుతున్నారన్నారు. ఇన్కమ్ క్యాస్ట్ సర్టిఫికెట్ల జారీలో ఆలస్యం జరుగు తోందన్నారు. అంతేగాక ఉగాది, రంజాన్ పండుగ సెలువుల వల్ల సర్టిఫికెట్లు ఇచ్చే పరిస్థితి కనిపించక నిరుద్యోగులు ఆందోళన చెందుతున్నారన్నారు. దరఖాస్తు గడువును ఏప్రిల్ 15 వరకు పొడిగిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళావతమ్మ, గోపాలకృష్ణ, పృథ్వి నాదం, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎత్తం మహేష్, ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి వంశి, ప్రసాద్, నాయకులు చిన్న కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన ఉండాలి

- అసిస్టెంట్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ రఘు



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న రఘు

నవతెలంగాణ- వనపర్తి

విద్యార్థులకు చట్టాలపై అవగాహన ఉండాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అసిస్టెంట్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ ఎం. రఘు అన్నారు. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం పెద్దగూడెం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ చిన్న వయస్సులో పెళ్లిళ్లు చేసుకోకుండా ఉన్నత చదువులు చదివి పాఠశాలకు మంచి పేరు తేవాలన్నారు. మైనర్లకు వాహనాలు ఇచ్చిన వాహన యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు అవుతాయన్నారు. ప్రేమ పేరుతో విద్యార్థిలను వేధిస్తే పోక్సో చట్టం కింద కేసు నమోదు అవుతాయని, దీని ద్వారా చదువుకు దూరమై ఇబ్బందులకు గురవుతారన్నారు. ఈ సందర్భంగా బాల్యవివాహాల చట్టం, పోక్సో యాక్ట్, మోటార్ వెహికల్ యాక్ట్, బాల కార్మికుల చట్టాలపై అవగాహన కల్పించారు. ఉచిత న్యాయ సలహాల కోసం 15100 టోల్ ఫ్రీ నెంబర్ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్ రాజేందర్ కుమార్, ప్రధానోపాధ్యాయుడు రంగస్వామి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల గుండెల్లో తెలుగుదేశం పార్టీ

- పార్టీ రాష్ట్ర కార్యదర్శి రామన్ గౌడ్



పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న టీడీపీ నాయకులు

నవతెలంగాణ-పెబ్బేరు

తెలుగుదేశం పార్టీ ఎప్పటికీ తెలుగుప్రజల హృదయాల్లో సుస్థిరంగా ఉంటుందని పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఎస్.రామన్ గౌడ్ అన్నారు. శనివారం తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెబ్బేర్ సుభాష్ చౌరస్తాలో ఆయన తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేశారు. దేశంలో ఏ రాజకీయపార్టీకి లేని విలక్షణ, విభిన్నత, వినూత్నత తెలుగు దేశం పార్టీ సొంతమన్నారు. ఆ లక్షణాలే పార్టీని తెలుగు జాతి మనసుల్లో నిలిపాయని అన్నారు. తెలుగుప్రజల ఆరాధ్య దైవం మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు పార్టీని ఏర్పాటు చేసి పేద, బడుగు, బలహీన వర్గాల స్వేచ్ఛ, సమానత్వం, ఆర్థికపురోభివృద్ధి కోసం పాటు పడ్డారన్నారు. ఎన్టీఆర్ అనంతరం పార్టీ పగ్గాలు చేపట్టిన చంద్రబాబు తెలుగుదేశం ఖ్యాతిని ఖండాంతరాల్లో ఇనుమడింపచేశారన్నారు. తెలుగు వారి శక్తియుక్తులను ప్రపంచానికి పరిచయం చేసిన దార్శినికుడిగా, తెలుగుమహిళల ఆర్థిక క్రమ శిక్షణను, ఓర్పు, నేర్పులతో కూడిన వారి నిర్వహణా సామర్థ్యాలను డ్వాక్రాసంఘాల రూపంలో బహిర్గత పరిచిన గొప్ప నాయకుడిగా చంద్రబాబు నిలిచారన్నారు. ఆయన అనుభవం, ఆలోచనలే ప్రజల ఆశలు, ఆకాంక్షల సాకారం దిశగా ముందుకు నడుపుతున్నాయనడంలో అతిశయోక్తి లేదన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు సితార వెంకటేష్, వాకిటి బాలరాజ్, కే.రాఘవందర్ గౌడ్, డా.బాషా, ఎల్ల గౌడ్ రాజు శెట్టి, జానీ, పరుశురాం, రవి, రాజు, అశోక్, తిరుమలేష్, ఖాయమ్ మేస్త్రి శ్రీను మరియి బాలకృష్ణ అభిమాన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ



నవతెలంగాణ- పెబ్బేరు

పెబ్బేరు మండలం వైశాఖపూర్ గ్రామంలోని ప్రగతి విద్యాలయంలో శనివారం విద్యార్థులు స్వ యం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యా యులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. పాఠశాల కరస్పాండెంట్గా జానేట్, ప్రిన్సిపాల్గా అల్మాస్, ఇన్చార్జిలుగా అపర్ణ, వైష్ణవి, ఉపాధ్యాయులుగా రోహిణి, రాణి, చందన, దీక్షిత, హర్షిత, శాన్విక, మోక్షిత తదతరులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠ శాల కరస్పాండెంట్ భీమ్సాగర్, ఉపాధ్యాయ బృం దం తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-పెబ్బేరు



పెబ్బేరు పట్టణం రెండో వార్డుకు చెందిన బోలగరీ బాలరామ్ శనివారం మృతి చెందాడు. ఈ విషయాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దృష్టికి తీసుకురాగా బాధిత కుటుంబానికి సానుభూతి ప్రకటించి రూ. 5వేల ఆర్థిక సాయం ప్రకటించారు. కాంగ్రెస్ మహిళా నాయకురాలు, మాజీ కౌన్సిలర్ మంద అక్కమ్మ బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఎమ్మెల్యే ఆదేశంతో ఆర్థిక సాయం అందజేశారు. ఆమె వెంట మార్కెట్ యార్డు చైర్పర్సన్ ప్రమోదిని, వైస్ చైర్మన్ విజయ వర్ధన్ రెడ్డి, ఎల్లారెడ్డి, దయాకర్ రెడ్డి, కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
ఆదివారం | మార్చి 30, 2025 | www.navatelangana.com

సోదర భావంతో అభివృద్ధికి తోడ్పడుదాం

- రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక మంత్రి జూపల్లి



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మతాలకు అతీతంగా సోదర భావంతో మెలుగుతూ కలిసికట్టుగా అభివృద్ధికి తోడ్పడ దానికి కృషి చేయాలని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు మంత్రి, మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్, మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ యువ నాయకుడు దండు నరసిమ్మతో కలిసి హాజరై ముస్లిం సోదరుల కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనుష లందరం ఒకటేనని ఎవరికి తోచిన విధంగా వారు వాళ్ళ వాళ్ళ దేవుళ్లను మొక్కు కుంటూ, పండుగలు జరుపుకుంటారని ఈ పండుగలు మతాలకు సంబంధం లేకుండా సోదర భావంతో జరుపుకొని ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకొని కలిసికట్టుగా ఉండాలన్నారు. అలాగే ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందరికీ అందేవిధంగా చూస్తానని సంక్షేమ పథకాలు ఏ ఒక్క మతానికి చెంది నవి కావాని కొందరు మతాన్ని అడ్డుపెట్టుకొని రాజకీయం చేస్తున్నారని వారి మాటలు నమ్మకూడదన్నారు. కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగపురి విష్ణు, పెద్దకొత్తపల్లి సింగిల్ విండో అధ్యక్షులు బుడుగు శ్రీనివాసులు యాదవ్, మాజీ ఎంపీపీ వెంకటేశ్వరరావు, సింగిరి విండో డైరెక్టర్ దండు చంద్ర య్య, మాజీ సర్పంచులు వి.సత్యం, పగడాల చిన్నయ్య, నాగమ్మ కురుమయ్య, ఆదేర్ల వెంకటేశ్వర రెడ్డి, కృష్ణవేణి రాములు, మాజీ ఎంపీటీసీలు, శశికళ శివ శంకర్, అశోక్ రెడ్డి, జూపల్లి యువసేన తాలూకా నాయకులు శివ రాజేశ్వర రావు, నాయకులు, గోపాల్ రావు, ఇమాన్ గౌడ్, నరేంద్ర చారి, గుమ్మకొండ రమేష్ ముస్లిం సోదరులు సుల్తాన్, డబల్ రొట్టెల బాబా, ఖాదర్ పాషా, గులాం రసూల్, సలీం, మటన్ ఖాదర్, రఫీ పాల్గొన్నారు.

స్థానిక సంస్థల పరిష్కారానికి పోరాడుతాం

- జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్.శ్రీనివాసులు



నవతెలంగా-తెలకపల్లి

గ్రామాలలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే విధంగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని జిల్లా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనివాసులు అన్నారు. శనివారం మండ ల కేంద్రానికి చేరుకున్న వారు సీపీఐ(ఎం) మండల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో అనేక మౌలిక సమస్యలు నెలకొన్నాయని ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించిన ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన తిరిగి ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గోపాసు లక్ష్మణ్, జిల్లా సభ్యులు ఏం.విజయ్ గౌడ్, మండల కమిటీ సభ్యులు హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సాంప్రదాయ దినోత్సవం



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

బిజినేయపల్లి మండల పరిధిలోని పాలెంలో గల శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల(ఎ)లో శనివారం సాంప్రదాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రోజూ కళాశాలకు ఆధునిక దుస్తుల్లో వచ్చే విద్యార్థినీ విద్యార్థులు, మహిళా అధ్యాపకులు మాత్రం సంప్రదాయ దుస్తులు ధరించి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు, అధ్యాపకులు చీరలు, లంగావోణీలు, ధోతీలు, పంచెలు, కుర్తా, ప్యాంట్లు వంటి సాంప్రదాయ దుస్తులు ధరించి సందడి చేశారు. సాంప్రదాయ దుస్తులు ధరించి విద్యార్థులు మహిళా అధ్యాపకులు బతుకమ్మ ఆటలు, నృత్యాలు, ర్యాంపు వాక్, ఆటపాటలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాములు మాట్లాడుతూ కళాశాల జీవితంలో జరుపుకునే దినోత్సవాలు ప్రతి విద్యార్థికి ఎల్లప్పుడూ చాలా ప్రత్యేకమైన జ్ఞాపకాలన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మజ, అధ్యాపకులు డాక్టర్ నాగరాజు, డాక్టర్ సుష్మ, డాక్టర్ శివ, డాక్టర్ రాధా కుమారి, డాక్టర్ స్వప్న, డాక్టర్ నాగలింగం, వెంకటేష్, ప్రవళిత, రమ్య, యాదగిరి, మనోజ్ కుమార్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

హైకోర్టు కార్యదర్శిగా పసుపుల రాము

నవతెలంగాణ-తెలకపల్లి



మండల కేంద్రానికి చెందిన తెలంగాణ రాష్ట్ర హైకోర్టు అడ్వకేట్ పసుపుల రాము తెలంగాణ అత్యున్నత న్యాయ స్థానం హైకోర్టు అడ్వకేట్స్ అసోసియేషన్ ఎన్నికల్లో స్పోర్ట్స్, కల్చరల్ సెక్రెటరీగా ఎన్నికైనందున శనివారం మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. అడ్వకేట్ రాము గత పదేళ్లుగా హైకోర్టులో న్యాయవాదిగా సేవాలందిస్తూ, గత ప్రభుత్వంలో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్(ఏజీపీ)గా రెవెన్యూ, సోషల్ వెల్ఫేర్ విభాగాలకు ప్రభుత్వం తరపున తన వాదనలను వినిపించారు. వృత్తిలో నిబద్ధ త, తోటి అడ్వకేట్ మిత్రుల సమస్యలను తీరుస్తూ, వారికి చేదోడు వాదోడుగా మెలిగినందుకు గాను, సీనియర్ అడ్వకేట్లతో వినయ విధేయలతో ఉన్నందుకు సుమారు ఆరువేల పైచిలుకు ఓటర్లు ఉన్న అతిపెద్ద బార్ అసోసియేషన్‌కు తమ ప్రాంత బిడ్డ ఎన్నికైనందుకు ప్రజలు సంతోషాన్ని వ్యక్తపరిచారు. అదేవి ధంగా ఇంకా పై ఎత్తులకు ఎదగాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదిస్తున్నారు.

నెమలిని చంపిన దుండగులు

నవతెలంగాణ-తిమ్మాజిపేట

తిమ్మాజిపేట మండలం అప్పాజీపల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి కొందరు దుండగులు నెమలిని చంపినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. గ్రామా నికి వేరే పని మీద వచ్చిన ఇద్దరు వ్యక్తులు అల్లంపల్లి శివారులోని నెమలిని పట్టు కొని చంపినట్లు తెలిసింది. అయితే ఈ విషయాన్ని గమనించిన స్థానికులు అక్క డికి వెళ్లగా, నెమలిని వదిలి పారిపోయినట్లు తెలిసింది.పోలీసులకు సమాచారం ఇవ్వగా అక్కడికి చేరుకున్న వారు చనిపోయిన నెమలిని స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.ఇదిలా ఉండగా దీనిపై మరో కథనం వినిపిస్తుంది. కుందేళ్ళ కోసం వలవేయగా, అందులో నెమలి చిక్కి చనిపోయినట్లు కొందరు చెబుతున్నారు. వివరాల కోసం పోలీసులను సంప్రదించగా వారు అందుబాటులోకి రాలేదు. ఫారెస్ట్ అధికారులను సంప్రదించగా ప్రమాదవశాత్తు చనిపోయిందని మృతి చెందిన నెమలిని స్వాధీనం చేసుకొని దహనం చేసినట్టు తెలిపారు.

'నూతన సీసీ రోడ్లతోనే గ్రామాల అభివృద్ధి'

నవతెలంగాణ-ఊరుకొండ

గ్రామీణ ప్రాంతాల్లో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్లు.. గ్రామాల అభి వృద్ధికి సోపానాలని గ్రామ యువ నాయకులు, డైనమిక్ లీడర్ సందీప్ అన్నా రు. శనివారం మండల కేంద్రంలోని నేతాజీ చౌక్ నుంచి మజీద్ వరకు, దర్గా, బొడ్రాయిలను కలుపుతూ రూ.5 లక్షల విలువచేసే సీసీ రోడ్ల నిర్మాణం పనుల ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సందీప్ మాట్లాడుతూ మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ సహకారంతో ఎంపీ నిధుల నుంచి సీసీ రోడ్లు ఏర్పాటు చేశామని.. ఊరుకొండ గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే ప్రజలం దరూ కలిసికట్టుగా ఉంటూ అభివృద్ధి పనులకు సహకరించాలని కోరారు. గ్రామాల అభివృద్ధితోనే రాష్ట్రాలు, దేశాలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు కొమ్ము శ్రీను, లక్ష్మణ్, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.



మహిళల సాధికారతకు మరో ముందడుగు

- ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి



మహిళల సాధికారతకు మరో ముందడుగు వేసిందని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. శనివారం తుక్కుగూడలోని ప్రముఖ ఎలక్ట్రానిక్ కంపెనీ ప్రతినిధులతో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకారంతో ఇప్పటికే ప్రముఖ ఎలక్ట్రానిక్ కంపెనీలో 167 మంది మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఐక్యత ఫౌండేషన్, మరిన్ని అవకాశాలను తీసుకురావడానికి మరో కీలక ముందడుగు వేసిందన్నారు. ఈ సమావేశంలో మహిళలకు మరింత ఉద్యోగ అవకాశాలు, శిక్షణ, వృత్తిపరమైన అభివృద్ధి వంటి అంశాలపై చర్చించారు. ఈ ప్రయత్నం ద్వారా అన్ని సామాజిక వర్గాల మహిళలకు ఉపాధి అవకాశాలు పెంచి, ఆర్థికంగా స్వయం సమృద్ధం చేయడమే లక్ష్యంగా ఫౌండేషన్ పని చేస్తోందని, మహిళల సాధికారతకు అవకాశం ఉన్న ప్రతి కార్యక్రమానికి చేయూతనందించడానికి ఎప్పుడు ముందుంటామని తెలిపారు.

రైతు భరోసా నిధులు విడుదల చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు

నవతెలంగాణ-కల్వకుర్తి

ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రైతులకు వెంటనే రైతు భరోసా నిధులు జమ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు డిమాండ్ చేశారు. పట్టణం లోని పార్టీ కార్యాలయంలో శనివారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో రైతు భరోసా పథకం కింద రైతుల కు పంట సాగు కోసం ఇప్పటికీ రెండుసార్లు ఇవ్వాల్సినటు వంటి డబ్బులు కనీసం మూడు ఎకరాల లోపు రైతులకు పూర్తిగా ఒకసారి కూడా అందలేదని, వెంటనే రైతు భరోసా నిధులు విడుదల చేసి రైతులను ఆదుకోవాలన్నారు. ఈసారి జిల్లా వ్యాప్తంగా పల్లి పంట దెబ్బతిని, అదేవిధంగా మిర్చి



పంటకు గిట్టుబాటు ధర లేక ఈరోజు బోర్లు అడుగంటిపో యి రైతులు ఆర్థికంగా అప్పుల పాలు అయ్యారని ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రుణం మాఫీ కాలేదని రైతు భరోసా సక్రమంగా అమలు చేయలేదని ప్రైవేటు అప్పు లు తెచ్చి ఒక్కొక్కరు లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి నష్టాల పాలయ్యారన్నారు. రైతు భరోసా ఇచ్చి, 2 లక్షల వరకు రుణం చెప్పిన ప్రకారం పూర్తిగా మాఫీ చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా మహిళలకు రూ.2500, విద్యార్థినులకు స్కూటీలు, వృద్ధాప్య పింఛన్ రూ.4వేల వరకు పెంచుతామని చెప్పిన హామీ నిలబెట్టుకోవాలని, ఇందిరమ్మ ఇండ్లు పారదర్శకంగా అసలైన లబ్ధిదారులను గుర్తించి ఇవ్వాలన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించకుంటే జిల్లా మొత్తం ఆందోళనలు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు బి.ఆంజనేయులు, జిల్లా నాయకులు పి.పరశురాములు, జిల్లా నాయకులు సి.బాల్‌రెడ్డి, కల్వకుర్తి ఏరియా కమిటీ సభ్యులు కిషోర్, చెన్నయ్య, కృష్ణారెడ్డి, రాజు, శ్రీనివాసులు, రామకృష్ణ, సురేష్, జగన్, విజయ్ ఉన్నారు.

'పది' బార్ కోడింగ్ ప్రక్రియ పరిశీలన




నవతెలంగాణ-తిమ్మాజిపేట

పదో తరగతి పబ్లిక్ పరీక్షల మూల్యాంకనంలో గోప్యత పాటించేందుకు జవాబు పత్రాలకు బార్ కోడింగ్ ప్రక్రియను శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో కొనసాగుతున్న పదో తరగతి జవాబు పత్రాల కోడింగ్ ప్రక్రియను జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ పరిశీలించారు. ఇద్దరు చీఫ్ కోడింగ్ ఆఫీసర్లు, ఐదు మంది అసిస్టెంట్ కోడింగ్ ఆఫీసర్లను ఇందు కోసం నియమించారు. ఇక్కడ మూల్యాంకానికి వచ్చిన జవాబు పత్రాలు ఏ జిల్లా, ఏ పరీక్షా కేంద్రం, ఏ విద్యార్థి అని తెలియకుండా ఉండేందుకు వాటికి పిన్ చేసిన విద్యార్థి వివరాలన్నీ ఓఎంఆర్ షీట్‌లోని పార్ట్-1ను వేరు చేసి వాటిని ట్రంకు పెట్టెల్లో పెట్టి భద్రపరిచి తాళం వేస్తారు. వీటిని వేరు చేసే ప్రక్రియను డీఈఓ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ బార్ కోడింగ్ ప్రక్రియను పూర్తి గోప్యతతో నిర్వహించాలన్నారు. వివరాలు బయటకు పొక్కకుండా చర్యలు తీసుకోవాలని కోడింగ్ ఆఫీసర్లకు సూచించారు. కార్యక్రమంలో ప్రభుత్వ పరీక్షల నిర్వహణ అధికారి రాజశేఖర్ రావు, చీఫ్ కోడింగ్ అధికారులు కురుమయ్య యాదగిరి, సహాయ కోడింగ్ అధికారులు లత, నాగరాజ్, కృష్ణారెడ్డి, సత్య నారా యణ రెడ్డి, వెంకటేశ్వర్లు శెట్టి, వెంకటయ్య, సామ రమేష్ పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్ష కేంద్రాల తనిఖీ

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

బిజినేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర, జిల్లా పరిషత్ బాలిక ల ఉన్నత పాఠశాలలు, ఆల్ సెంట్ హైస్కూల్, పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో కొనసాగుతున్న బయోసైన్స్ పదో తరగతి పరీక్షా కేంద్రాలను జిల్లా విద్యా శాఖ అధికారి ఏ.రమేష్ కుమార్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రాలలో ప్రతి రూమ్‌కు వెళ్లి పరిశీలించారు. మాస్ కాపీ జరగకుండా జాగ్రత లు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. విద్యార్థులకు తాగు నీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇతర సౌకర్యాలు, నిరంతరం విద్యుత్ సరఫరాలో ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లను పరిశీలించారు. ప్రతి ఒక్కరి ని తనిఖీ చేసిన తర్వాత లోపలికి పంపాలని, సెల్ ఫోన్‌ను అనుమతించొద్దని ఆదేశించారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా జరిగేలా చూడాలని తెలిపారు. పాలెం పాఠశాలలో 206 మంది విద్యా ర్థులకు 206 మంది విద్యార్థులు, బిజినపల్లి బాలికల పాఠశాలలో 170 మంది విద్యార్థులకు 170 మంది విద్యార్థులు, బాలుర ఉన్నత పాఠశాలలో 156 మంది విద్యార్థులకు 155 మంది విద్యార్థులు, అల్‌సెంట్ హైస్కూల్‌లో 200 మంది



విద్యార్థులకు 200 మంది విద్యార్థులు నేటి బయోసైన్స్ పరీక్షకు హాజరయ్యారని డీఈవో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 22 పరీక్షా కేంద్రాలను అధికారులు తనిఖీ చేసినట్లు తెలిపారు. ఉదయం 8గంటలకు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాల యం నుంచి జిల్లాలోని పరీక్షల అధికారులతో సెట్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించి, పలు సూచనలను అందజేశారు. ఇప్పటివరకు జిల్లాలో కొనసాగుతున్న 'పది' పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయని, ఏప్రిల్ 2న జరిగే చివరి సోషల్ పరీక్షను ప్రశాంతంగా నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ పరీక్షల నిర్వహణ అధికారి రాజశేఖర్‌రావు, ఎంఈఓ భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రజా ఆరోగ్య సేవలు నాణ్యతగా అందించాలి

- జిల్లా టీకాల అధికారి డాక్టర్ కె రవికుమార్ నాయక్

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

జిల్లా వైద్య ఆరోగ్య ద్వారా అందిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా సంక్షేమ ఆరోగ్య సేవలు నాణ్యతగా ఉంటూ ప్రజలకు మెరుగ్గా అందించాలని జిల్లా టీకాల అధికారి డాక్టర్ కే.రవికుమార్ నాయక్ అన్నారు. బిజినపల్లి మండల పరిధిలోని లట్టుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా నిర్వహిస్తున్న గంగారం ఆరోగ్య ఉపకేంద్రంలో శనివారం జాతీయ నాణ్యత ప్రమాణాల గుర్తింపుకు ప్రత్యేకంగా వర్చువల్ పరిశీలన జాతీయ అధికారులు నిర్వహించారు. జాతీయ



గ్రామీణ ఆరోగ్య పథకం ఢిల్లీ అధికారులు డాక్టర్ సంజయ్ మిశ్రా, డాక్టర్ సుంద రం అంతర్జాలం ద్వారా ప్రత్యేకంగా వర్చువల్ పద్ధతిలో పరిశీలించారు. ఆస్పత్రి లో అందిస్తున్న సేవలు, సిబ్బంది పనితీరు, రోగులకు అందిస్తున్న ఆరోగ్య సేవలు వివరాలు, రోగులకు కల్పిస్తున్న వసతులు, చికిత్సలు, రోగులు పొందుతున్న వైద్య సహాయం, ఆస్పత్రిలో నిర్వహిస్తున్న నివేదికలు తయారు చేస్తున్న పద్ధతి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు వర్చువల్ విధానంలో ప్రత్యేకంగా వివరించారు. జిల్లాలో పూర్తిగా వెనుకబడ్డ గ్రామీణ, గిరిజన ప్రాంతంగా గుర్తింపు పొందిన గంగారంలో అందిస్తున్న సేవలపై ప్రత్యేకంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. లట్టుపల్లి వైద్యాధికారి డాక్టర్ టి.ప్రసన్న, మిడ్ లేవల్ హెల్త్ ప్రొవైడర్ డాక్టర్ బి.తేజస్విని, ఇతర ఆరోగ్య సిబ్బంది ప్రత్యేకంగా పరిచయం విధానంలో పాల్గొని వారికి అడిగి న నివేదికలు అందించారు. నాణ్యత ప్రమాణాల పరిశీలనలో డిస్ట్రిక్ట్ క్వాలిటీ అష ఉరేన్స్ మేనేజర్ డాక్టర్ బి.సంతోష్ కుమార్ జాతీయ అధికారులతో సమన్వయ పరిచారు. కార్యక్రమంలో డాక్టర్ చింతపట్ల నీరజ్ కుమార్, డాక్టర్ సంతోష్ కుమార్, పర్యవేక్షకులు బాలమని, ఆరోగ్య కార్యకర్తలు టి.యాదగిరి, నగేష్, మహిళా ఆరోగ్య కార్యకర్తలు బొజ్జమ్మ, విజయలక్ష్మి, వరలక్ష్మి, జ్యోతి, చంద్రశేఖర్, శ్రీనివాస్, ఆశా కార్యకర్తలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బడుగులకు రాజ్యాధికారం దిశగా బీసీలు అడుగులు

- పీఏసీఎస్ చైర్మన్ నాయినోళ్ల బాల్‌రాజు గౌడ్

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం సాధించే దిశగా బీసీలు అడుగు లు వేస్తున్నారని బీసీ నాయకుడు, పీఏసీఎస్ చైర్మన్ నాయినోళ్ల బాల్‌రాజు గౌడ్ అన్నారు. బిజినేపల్లి మండల కేంద్రంలో శనివారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ కులాల్లో సామాజిక చైతన్యం మొదలైందని, రాబోయ్యే రోజు ల్లో అట్టడుగు వర్గాలతో కలిసి దేశం అంతటా పాలకులుగా మనల్ని మనమే పరి పాలించుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు. 175ఏళ్ల క్రితమే సమాజంలో అగ్రవర్ణాల అనిచివేతకు గురై సామాజిక వికాసం పొందని కులాల్లో చైతన్య జ్వాల లు రగిలించిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే అని కొనియా డారు. అట్టడుగు వర్గాలు, మహిళలు విద్య అభ్యసం చేస్తేనే సామాజిక మార్పు వస్తుందని బలంగా నమ్మిన పూలే తన భార్య సావిత్రిబాయి పూలేకు చదువు నేర్పి దేశంలో మొదటి మహిళ ఉపాధ్యాయురాలుగా చేసి బాలిక విద్యను ప్రోత్సహించి పురుషాధిపత్యాన్ని వ్యతిరేకించిన గొప్ప సామ్యావాది అన్నారు. థామస్ పైన్ అరే ఇంగ్లీష్ కవి రాసిన 'రైట్స్ ఆఫ్ మ్యాన్' అనే పుస్తకాన్ని చదివి సామాజిక న్యాయం పట్ల తీవ్రమైన భావాన్ని పెంపొందించుకున్నాడు. అలాగే 1873లో సత్యశోధక్ సమాజ్ స్థాపించి మహిళలు, శూద్రులు, దళితులు వంటి అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం పోరాటం చేశాడని తెలిపాడు. పూలే రాసిన 'గులాంగిరి'



అనే పుస్తకంలో అప్పటి సామాజిక పరిస్థితులను, నిమ్న వర్గాలపై అగ్రవర్ణాల కృత్యాలను కళ్లకు కట్టినట్లు వివరించారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి జీవితానే త్యాగం చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహావి ష్కరణ మహోత్సవాన్ని పండుగలా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 9న నిర్వహించే విగ్రహా ఆవిష్కరణకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి ప్రజలు వేలాదిగా తరలివచ్చి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ఐక్యత ను చాటాలని కోరారు. విగ్రహ ఆవిష్కరణకు అన్ని పార్టీల ప్రముఖులను, ఆయా కుల సంఘాల నాయకులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఆయన రాష్ట్ర దళిత సంఘాల నాయకుడు మంగి విజయ్, విగ్రహా ఆవిష్కరణ కమిటి సభ్యులు అంతటి రాజేందర్, సత్యశీల సాగర్, ఇండ్ల శ్రీనివాసులు, ఆల్వాల భగవంత్ గౌడ్, మల్లేష్ గౌడ్, అనిల్ గౌడ్, పృథ్వీరాజు, కిశోర్, ఆఫ్జల్ తదితరులు ఉన్నారు.

ఉపాధి కూలీలకు వసతులు కల్పించాలి : ఎంపీడీఓ

ఊరుకొండ : జాతీయ ఉపాధి హామీ పథకం లో భాగంగా గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులకు వెళ్లే కూలీలకు అన్ని రకాల వసతులు కల్పించాలని ఎంపీడీవో కృష్ణయ్య అన్నారు. శనివా రం మండల పరిధిలోని ఇప్పపహాడ్ గ్రామంలో ఉపాధి హామీ పథకం క్రింద రైతు పొలాల్లో భూమి అభివృద్ధి పనులను సందర్శించి, కూలీలతో మాట మాట కలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను తాగునీరు, నీడ కొరకు షేడ్‌టెంట్, మెడికల్ కిట్, ఓఆర్ఎస్



ప్యాకెట్లు ఏర్పాటు చేయాలని సంబంధిత పంచాయ తీ కార్యదర్శికి సూచించారు. అనంతరం హరిజన వాడలో తాగునీటి సౌకర్యం గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఎండాకాలంలో ప్రజలకు ఎలాంటి తాగునీటి ఇబ్బంది కలుగకుండా, అవసరమైన చోట ట్యాంకర్ల ద్వారా తాగునీరు సరఫరా చేయుటకు పంచాయతీ కార్యదర్శికి సూచించారు. పైపు లైను రిపేర్ నిమిత్తం తవ్విన గుంతల వల్ల ఇబ్బంది పడు తున్నట్లు గ్రామస్తులు తెలుపగా, రెండురోజుల్లో పరిష్కరించాలని పంచాయతీ కార్యదర్శికి సూచించా రు. కార్యక్రమంలో ఎంపీఓ లక్ష్మణ్, ఏపీవో నర్సింహా, పంచాయతీ కార్యదర్శి, పద్మ, ఫీల్డ్ అసిస్టెంట్ కృష్ణయ్య, ఉపాధి కూలీలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కుల వివక్ష వ్యతిరేకంపై అధ్యయనం

- కేవీపీఎస్ జిల్లా నాయకులు చింతల నాగరాజు



నవతెలంగాణ-ఉప్పునుంతల

మండల పరిధిలోని కొరటికల్ గ్రామంలో శనివారం కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం, అంబేద్కర్ యువజన సంఘంల ఆధ్వర్యంలో అచ్చంపేట నియోజకవర్గం, మండలస్థాయిలో డాక్టర్ బీఆర్.అంబేద్కర్ మహాత్మ జ్యోతిరావు పూలే జన జాతరను ప్రతి ఏడాది మాదిరిగానే ఏప్రిల్ మాసాన్ని మహనీయుల మాసంగా ప్రకటించుకుని మహాత్మ జ్యోతిరావు పూలే డాక్టర్ బీఆర్.అంబేద్కర్ జన జాతరలు నిర్వహిస్తున్నట్లు కేవీపీఎస్ జిల్లా నాయ కులు చింతల నాగరాజు అన్నారు. మండల నాయకులు పాతుకుల కొండలు, మేకల శేఖర్, బొడ్డుపల్లి ప్రసాద్, మాగాని ప్రశాంత్, కంచె హుస్సేన్, ప్రకాష్‌లు మాట్లాడుతూ జన జాతర సభలు నిర్వహించి కుల వివక్ష అంటరానితనం అధ్య యనం చేసి కుల వివక్ష రూపంపై ప్రత్యక్ష ప్రతిఘటన కార్యక్రమాన్ని రూపొం దిస్తామని తెలిపారు. దళితుల ఆత్మగౌరవ పతాకాన్ని ఎగురవేస్తామన్నారు. ఈ పోరాటంలో కేవీపీఎస్ నాయకత్వం అగ్రభాగాన నిలబడాలన్నారు. గ్రామాలలో కుల వివక్షాలు ఉంటే స్థానిక ఎస్సై, తహసీల్దార్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. మండలంలో అన్ని గ్రామా లలో సామాజిక చైతన్య యాత్రలు ఏప్రిల్ మాసం మహనీయుల మాసం సందర్భంగా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కార్యకర్తలు సైదులు, అనిల్, గణేష్, శ్రీశైలం, ఆనంద్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

'తీగలపల్లి కట్టపై బీటీ రోడ్డు నిర్మించాలి'



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

ఏదుల రిజర్వాయర్ తీగలపల్లి కట్టపై తక్షణమే బీటీ రోడ్డు నిర్మించాలని సీపీఐ(ఎం) మండల కమిటి డిమాండ్ చేసింది. కోడేరు మండల పరిధిలోని తీగలపల్లి రిజర్వాయర్ కట్టపై నుంచి గల ప్రధాన రహదారిని శనివారం సీపీఐ(ఎం) బృందం సందర్శించారు. రిజర్వాయర్ నిర్మాణ పనులు చేపట్టినప్పటి నుంచి బీటీ రోడ్డును దారి మళ్లించి రిజర్వాయర్ నిర్మించిన అధికారులు రోడ్డు పనులు చేపట్టకపోవడంతో కోడేరు నుంచి తీగలపల్లి రిజర్వాయర్ కట్ట మీదుగా వెళ్లే రహ దారి పూర్తిగా దుమ్ము, దూలిమయమై ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్న నేపథ్యంలో సీపీఐ(ఎం) కోడేరు మండల కమిటీ శనివారం రోడ్డును పరిశీలించి మెగా కంపెనీ అధికారులతో, ఇరిగేషన్ అధికారులతో రోడ్డును తక్షణ మే నిర్మా ణాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇందుకు స్పందించిన మెగా కంపె నీ హెచ్ఆర్ మాధవరావు, సంబంధిత డీఈ సత్యనారాయణ గౌడ్‌ను సంప్రదిం చాలని తెలిపారు. డీఈ సత్యనారాయణ గౌడును సంప్రదించగా ఏప్రిల్ 15వ తేదీ నుంచి పనులు ప్రారంభిస్తామని ఆయన హామీ ఇచ్చారు. రోడ్డును సంద ర్శించిన వారిలో సీపీఐ(ఎం) కోడేరు మండల కార్యదర్శి నరసింహతోపాటు మండల కమిటీ సభ్యులు బిచ్చన్న, వెంకటమ్మ, వై.రవి, శివశంకర వరప్రసాద్, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు డి.శివయ్య, ఎస్ఎఫ్ఐ నాయకుడు వి.రాజేష్, పోలసాని రాములు తదితరులున్నారు.

యువత డ్రగ్స్‌కు బానిస కావద్దు

- పాలెం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాములు



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

యువత డ్రగ్స్‌కు బానిస కావద్దని పాలెం శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల అటానమస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాములు అన్నారు. మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహనకు సంబంధించిన గోడ పత్రికను శనివారం కళాశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ యువత డ్రగ్స్‌కు బానిస కావడం మత్తులో వారు అవాంఛనీయ సంఘటనలకు పాల్పడ డం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు యువత తప్పుదారి పట్టడంపై దృష్టి సారించాలని సూచించారు. డ్రగ్స్ గురించి వాటిని వాడితే వచ్చే పరిణామాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాల వాడకం నిషేధా నికి కట్టుబడి ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల యాంటీ డ్రగ్స్ కమిటీ కో-ఆర్డినేటర్ శివ దొడ్డ, సభ్యులు డా.నాగరాజు, డా.స్వప్న, వైస్ ప్రిన్సి పాల్ డా.పద్మజ, లైబ్రేరియన్ డా.వర్కాల శ్రీనివాస్, అధ్యాపకులు డా.సుష్మ డా.రాధా కుమారి, డా.నాగలింగం, వెంకటేష్, యాదగిరి, మనోజ్, ప్రవళిత, రమ్య ప్రకాష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వాటర్ బాటిల్ల పంపిణీ



మహబూబ్‌నగర్ డెస్క్ : కోడేరు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఆరో తరగతి విద్యార్థులకు, విద్యార్థినీ లకు ఏపీటీపీఏ ఆధ్వర్యంలో వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. ఆవోపా జిల్లా ఉపాధ్యక్షుడు వాస రాఘవేందర్ కుమా రుడు వంశీ కూతురు వందన పుట్టినరోజు సందర్భంగా వాటర్ బాటిల్స్‌ను కోడేరులో, వివిధ ప్రాంతాలలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొల్లాపూర్ యూనిట్ అవోపా అధ్యక్షులు సోమిశెట్టి ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థు లందరూ ఎండ వేడిమికి తగిన జాగ్రత్తలు తీసుకుంటూ ఎప్పుడు కూడా తన దగ్గర వాటర్‌ను ఉంచుకోవాలని విద్యార్థులకు సూచించినారు. వాస రాఘ వేందర్‌కి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జ్ హెడ్మాస్టర్ కృష్ణయ్య, పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం



మల్దకల్: మండల కేంద్రంలోని గాంధీచౌక్ ఆవరణలో టీడీపీ స్థాపించి43 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మండలకేంద్రంలోని ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు బంగి గోవిందు పార్టీ జెండా ఆవిష్క రించి ఎన్టీఆర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 1982 మార్చి 29 నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించారన్నారు. కేవలం 9నెలల కే పార్టీని అధికారంలోకి రావడం జరిగిం దన్నారు. ఈ కార్యక్రమంలో సవారన్న.తిమ్మప్ప. రాముడు, శేఖర్, ఎల్లప్ప.ఆంజనేయులు,రంగస్వామి,మల్లికార్జున్ నర్సింహులు సోమిరెడ్డి పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులను పరిశీలన

నవతెలంగాణ గట్టు

మండలంలోని దాదాపు అన్ని గ్రామాలలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన సీసీ రోడ్డు పనులను మాజీ ఎంపీపీ విజయ్ కుమార్ పరిశీలించారు. నాలుగు కోట్ల నాలుగు లక్షల పనులు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సహకారంతో మంజూరైనటువంటి నాలుగు కోట్ల నాలుగు లక్షల పనులు చురుగ్గా సాగుతున్నాయన్నారు. ఇప్పటికే దాదాపు అన్ని గ్రామాల్లో రోడ్డు పనులు పూర్తయినావని మిగిలిన పనులు కూడా ఈ రెండు మూడు రోజులు అన్ని పనులు పూర్తి అవుతాయని మాజీ ఎంపీపీ విజయ్ కుమార్ తెలిపారు. గ్రామాలలో సీసీ రోడ్లు డ్రైనేజీలు నిర్మించడం వల్ల గ్రామాలు మంచిగా అభివృద్ధి చెందుతాయని మంచి చూడడానికి మంచి వాతావరణము ఉంటుందని గ్రామాల్లో పారిశుధ్యం నీటుగా ఉంటుందని కనుక గ్రామాల్లో గ్రామ రూపురేఖలే మారిపోయి అభివృద్ధి బాట పడతాయని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా ఘట్టు మండలంలోని గ్రామాలకు ఇంత పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేయించిన శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కి జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్ కి పంచాయతీరాజ్ ఇంజనీర్స్ కు గట్టు మండల ప్రజల తరఫున ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

ఉగాది, రంజాన్ పండులను ప్రశాంతంగా జరుపుకోవాలి : ఎస్సై

నవతెలంగాణ- గట్టు



మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో గట్టు ఎస్సై కేటి మల్లేష్ మాట్లాడుతూ మండలంలోని ఆదివారం ఉగాది పండుగ ,సోమవారం రంజాన్ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్సై శనివారంప్రకటన తెలిపారు. హిందువులు ఉగాది పండుగను కొత్త సంవత్సరంగా భావిస్తున్నారు అదే విధంగా రంజాన్ పండగ ముస్లింలు ఎంతో ప్రవర్తనంగా జరుపు కుంటున్నారు కనుక ఎటువంటి గొడవలు లేకుండా ప్రశాంతంగా పండగలు జరుపుకోవాలని తెలియజేశారు గట్టు ఎస్సై తెలియజేశారు ఉగాది రంజాన్ మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



నవతెలంగాణ గట్టు

మండలం చాగదోన గ్రామానికి చెందిన ఎస్నగేష్ కు గత సంవ త్సరం అనారోగ్యంతో కర్నూలు ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందారు సీఎంఆర్ఎఫ్ దరఖాస్తు చేసుకోగా వారికి వచ్చిన చెక్కును ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు 18 వేల రూపా యల చెక్కును వారికి అందజేసిన మాజీ ఎంపీపీ జె విజయ్ కుమార్ స్వగ్రాహం చాగదోన గ్రామానికి వెళ్లి అందజేశారు.

లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయంలో అన్నదానం

నవతెలంగాణ గట్టు



మండల పరిధిలోని మాచర్ల గ్రామంలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలోని అమావాస్య సందర్భంగా మాగనూరు మండలం కొల్పూర్ గ్రామానికి చెందిన సవిత శ్రీనివాసులు దంపతులు ఆధ్వర్యంలో చెన్నకేశవ మాలంలోని ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి అభిషేకం నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు మధ్యాహ్నం రెండు గంటలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

నల్లమల్ల ఘాట్ రోడ్డులో ఘోర రోడ్డు ప్రమాదం

- మహారాష్ట్ర ఐపీఎస్ అధికారి దుర్మరణం



నవతెలంగాణ -అచ్చంపేట

నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ ఏరియా నల్లమల్ల అటవీ ప్రాంతంలో రోడ్డు ప్రమాదం జరిగింది. మహారాష్ట్రకు చెందిన ఐపీఎస్ అధికారి దుర్మరణం చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. మహారాష్ట్ర పోలీస్ అకాడమీ లో విధులు నిర్వహిస్తున్న ఐపీఎస్ అధికారి సుధాకర్ పటేల్ రోడ్డు ప్రమాదంలో చనిపోయారు. అమ్రాబాద్ మండలం దోమల పెంట సమీపంలో ఐపీఎస్ అధికారి శ్రీశైలం దర్శనానికి వెళుతున్న సందర్భంలో హైదరాబాదు కు చెందిన ఆర్టీసీ బస్సు కారు ఢీ కొట్టింది. దీంతో ఐపీఎస్ అధికారి సుధాకర్ పటేల్ తో తో పాటు కష్టారావు అనే వ్యక్తి మతి చెందారు.

క్రైస్తవులను హింసించోద్దు

- సామాజిక విప్లవకారుడు...డాక్టర్ ప్రేమ్ కుమార్

నవతెలంగాణ-ఇటిక్యాల



క్రైస్తవులను హింసించోద్దని సామాజిక విప్లవకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ అన్నారు.జోగులాంబ గద్వాల్ జిల్లా కేంద్రంలో శనివారం విలేకర్ల సమావేశంలోమాట్లాడుతూ క్రైస్తవులపై దాడులు సరి కాదన్నారు.సామాజిక విప్లవకారుడు...డాక్టర్ ప్రేమ్ కుమార్ ... దేశం లో క్రైస్తవుల పై దాడులు రోజూ రోజూ కి పెరిగిపోతు న్నాయని.. క్రైస్తవులను హింసించోద్దని. క్రైస్తవులు ప్రేమను పంచేవారు. శత్రువులను సైతం ప్రేమించే వారన్నారు. వారిని చంపడం.. హింసించడం తగదని హితవు పలికారు... క్రైస్తవులు మంచి మార్గాన్ని బోధిస్తున్నారని . మతాన్ని మార్చడం లేదని..క్రైస్తవుల పై దాడులు చెయ్యడం ఎంత వరకు సమంజసమన్నారు. ముందుగా మనమందరం భారతీ యులం.. కులం, మతం అంటూ..కొట్టుకుచస్తుంటే.. భావితరాలకు మనం ఏం నేర్పిస్తునట్లు అని.. మనం అందరం కలసి జీవించడం... ప్రేమను పంచడం నేర్చుకున్నప్పుడే.. మన దేశం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందన్నారు.భావి తరాలకు మనం అందరం మంచినీ అందించినట్లు..అవుతుందని.. డాక్టర్ ప్రేమ్ కుమార్ అన్నారు.

ఏ అర్ ఎస్సైని ఘనంగా సన్మానం

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల



పోలీస్ శాఖలో వివిధ ప్రాంతాల్లో వివిధ హెూదాలో విధులు నిర్వర్తిస్తూ నేడు స్వచ్ఛంద పదవీ విరమణ పొందిన ఏఆర్.ఎస్సై జె.వెంకట్రాములును శనివారం జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు తన ఛాంబర్ లో ఘనంగా సత్కరించారు.జిల్లా పోలీస్ సాయుధ దళ విభాగంలో ఏ.ఆర్.ఎస్సై గా విధులు నిర్వహిస్తున్న జె . వెంకట్రాములు పోలీసు శాఖలో 32 సంవత్సరాల పాటు తమ సర్వీస్ ను పూర్తి చేసుకొని నేడు స్వచ్ఛంద పదవీ విరమణ పొందారు. గత 32 సంవత్సరాలుగా క్రమశిక్షణతో పోలీస్ శాఖలో పనిచేస్తూ సేవలు అందించడం అభినందనీయమని, పోలీస్ డ్యూటీ నీ, కుటుంబాన్ని బ్యాలెన్స్ చేసుకుంటూ నిబద్ధత తో పని చెయ్యడం గొప్పవిషయమని తెలియజేస్తూ స్వచ్ఛంధ పదవీ విరమణ పొందుతున్న అధికారిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో సాయుధ దళ డి.ఎస్పి నరేందర్ రావు , అర్.ఐ వెంకటేష్ , అర్.ఎస్సై లు విజయ భాష్కర్, చంద్ర కాంత్ పాల్గొన్నారు.

సొరంగంలో రెస్క్యూ టీం సహాయక చర్యలు


- ప్రాణాలకు తెగించి సొరంగంలో కార్మికులు
- అవరోదాలను అధిగమిస్తూ... మృతదేహాలను బయటకు తీస్తూ...
- రెండు మృతదేహాలను బయటకు తెచ్చిన రెస్క్యూ టీం మరికొన్ని గంటల్లో మరిన్ని మృత దేహాలు బయటకు తెచ్చే అవకాశం

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

డిండి దగ్గర ఉన్న మన్నెవారిపల్లి నుంచి దోమలపెంట వరకు నిర్మిస్తున్న సొరంగం 43 కిలోమీటర్లు ఉంటుంది. రెండు వైపులా టీబీఎం మిషన్ ద్వారా గుట్టలను తొలుస్తూ... టన్నెల్ ఏర్పాటు చేస్తున్నారు. 20 ఏళగా ఎస్ఎల్బీసీ నిర్మాణ పనులు నడుస్తున్నాయి. అయితే తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ ప్రాజెక్టు వేగంపై నీలినీడలు కమ్ముకున్నాయి. 2023లో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మళ్లీ పనులు మొదలు పెట్టారు.ఈ నెల 22న ఉదయం 8 గంటలకు దోమలపెంట నుంచి సొరంగంలోకి పోయిన కార్మికులపై టన్నెల్ కూలి 8 మంది కార్మికులు ప్రమాదంలో చిక్కుకున్నారు. కొంత మంది కార్మికులు గాయాలైయ్యాయి. 32 మంది బయట పడ్డారు. చిక్కుకున్న కార్మికుల పరిస్థితి నేడు దయనీయంగా మారింది.

సొరంగంలో చిక్కుకున్న కార్మికులను బయటకు తీయడం అంటే అదో పెద్దసాహసోపేత చర్య అని చెప్పవచ్చు.దోమలపెంట నుంచి సొరంగంలో 14.5 కిలోమీటర్ల దూరంలో జరిగిన ప్రమాదం తలుచుకుంటేనే బయమేస్తోంది.ముఖ్యంగా ప్రమాదంలో ఇరుక్కున్న కార్మికులను వెలికి తీయడానికి రెస్క్యూటీం చర్యలు సాహసోపేతమైనవని చెప్పవచ్చు. ప్రమాదం





జరిగిందని తెలియగానే మంత్రులు, ఉత్తమకుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలతో పాటు ఎమ్మెల్యేలు నల్లగొండ, నాగర్‌కర్నూల్ జిల్ల కలెక్టర్‌లు, ఎస్పీలు వచ్చి సమీక్ష చేశారు.సొరంగంలో ఇరుక్కున్న వారిని సురక్షితంగా బయటకు తీసుక రావాలని కార్మికుల చేత సహాయక చర్యలు ప్రారంబించారు. ఉబికి వస్తున్న ఊట, పై నుండి పడుతున్న మట్టి సహాయక చర్యలను ముందు సాగనివ్వడం లేదు. సహాయక చర్యల వల్ల కార్మికులు బటయకు రాకపోగా రెస్క్యూ టీం సైతం ప్రమాధంలో పడే అవకాశాలు ఉన్నాయి. అయినా ప్రాణాలను లెక్క చేయకుండా కార్మికులను బయటకు తీసుక రావడానికి తీవ్ర ప్రయత్నం చేశారు. మైనింగ్, హైడ్రా, ఆర్మీ, నేవీతో పాటు సింగరేణి నుండి నిపుణులను పిలిచి సహాయక చర్యలో బాగస్వాములను చేశారు. అయినా కార్మికుల ఆచూకి తెలియకపోవడంతో పీపీఆర్ తో స్కానింగ్ చేశారు. ఎంతకీ కార్మికుల ఆనవాళ్లు లేకపోవడంతో కేరళ నుండి క్యాడావర్ డాగ్స్‌తో సొరంగంలో కార్మికులను గుర్తించే ప్రయత్నం చేశారు.డాగ్స్ డి-1 డీ -2 రెండు ఆనవాళ్లను గుర్తించారు. ప్రమాదం పొంచిఉన్న నేపథ్యంలో ఇంకా ప్రాణ నష్టం జరగకుడదని రోబోలను దించారు. అయితే పై నుండి నీరు, మట్టి వస్తుండటంతో రోబోలకు సైతం అక్కడ అనుకూల వాతావరణం లేదు. డాగ్స్ గుర్తించిన ప్రదేశాలలో ఈనెల 22,26 రెండు మృత దేహాలను బయటకు తీశారు.మిగితా కార్మికులను బయటకు తీసే ప్రయత్నంలో కార్మికులు తీవ్ర కృషి చేస్తున్నారు.

బయం గుప్పిట్లో సొరంగం

సొరంగంలో జరిగిన ఘటన కార్మికులను కాపాడే ప్రయత్నం రోజురోజుకు మరింత ప్రమాదకరంగా మారుతుంది. సొరంగంలో ఒకేసారి 150 మంది కార్మికులు అధికారులు వెళ్లి సహాయక చర్యలో పాల్గొంటున్నారు. సొరంగంలో రాలుతున్న మట్టి కార్మికులపై పడే అవకాశాలున్నాయి. టన్నెల్ పైబాగం మొత్తం నీటి బొట్లు పడుతోంది. అక్కడక్కడ మట్టి కూలి పోతోంది.

శ్రీశైలం సమీపంలో దోమలపెంట దగ్గర ఎస్ఎల్బీసీ సొరంగంలో జరిగిన ప్రమాదం యావత్ భారత దేశ ప్రజలను దిగ్భ్రాంతికి గురిచేసింది. గత నెల 22న సొరంగం కూలి ఇద్దరు, ఇంజనీయర్లతో పాటు ఆరుగురు కార్మికులపై మట్టిలో కూరుకపోయారు.రెస్క్యూ టీం, క్యాడావర్ డాగ్స్, రోబోలతో పాటు రెస్క్యూ టీం సభ్యులు శ్రమ ఫలితంగా ఇద్దరి ఇంజనీయర్ల మృతదేహాలను బయటకు తీయగలిగారు.మిగితా ఆరు మంది కార్మికులు మట్టిలోనే సజీవ సమాది అయినట్లు తెలుస్తోంది.సొరంగం కూలిన 500 మీటర్ల పరిధి అత్యంత ప్రమాదకరమని నిపుణులు తేల్చిచెప్పారు. ఎప్పుడు కూలుతుందో కూడా తెలియని బయంకర పరస్థితులు నెలకొన్నాయి. సొరంగంలో రెస్క్యూ టీం సహాయక చర్యలకు అనేక అవరోదాలున్నా.. తమ ప్రాణాలను ఫణంగా పెట్టి రెస్క్యూ ఆపరషన్‌లో పాల్గొంటున్న కార్మికుల సాహస చర్యలకు జిల్లా ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు. అభినం దనలు తెలిపారు.

టన్నెల్‌కు అమర్చిన సిమెంటు రివిట్‌మెంటు కూలి కార్మికులపై పడే అవకాశాలున్నాయి. అందుకే కార్మికులకే కాదు రోబోలు సైతం అక్కడ పనిచేయలేని స్థితి నెలకొన్నది.నిమిషానికి 5వేల లీటర్ల నీరు వచ్చి చేరుతోంది. మట్టి కూలిటన్నెల్ మొత్తం కమ్ముకపోతుంది. ఇక సొరంగంలో గాలి వెలుతురు ఉండటం లేదు. అప్పుడప్పుడు లోపల విద్యుత్ అంతరాయం ఏర్పడి చిమ్మచీకట్లు కమ్ముకుంటున్నాయి. కార్మికులు అధికం కావడం సొరంగం చిన్నగా ఉండటం వల్ల షానిటేషన్ సమస్యగా మారింది.కార్మికుల ఆచూకి కోసం గాలిస్తున్న రెస్క్యూ టీం సభ్యులకు జిల్లా ప్రజలు ప్రశంసిస్తున్నారు.



రైతులను నిండా ముంచిన ప్రభుత్వం

- బీఆర్ఎస్ జిల్లా నాయకులు కురువ పల్లయ్య



నవ తెలంగాణ-జోగులాంబ గద్వాల

అలంపూర్ నియోజకవర్గం ఐజ మండలంలోని సింధూనూర్ గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఎదుట రూ.2 లక్షల రుణమాఫీ చేయాలి అని వరంగల్ డిక్లరేషన్ హామీ పత్రాలతో రైతులు నిరసన తెలిపారు.బీఆర్ఎస్ జోగులాంబ గద్వాల జిల్లా నాయకులు కురువ పల్లయ్య రైతులకు మద్దతు తెలిపి మాట్లాడారు.వరంగల్ డిక్లరేషన్ లో మేము వచ్చిన వెంటనే ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామన్న హామీ ఏమైంది అని డిమాండ్ చేశారు.ఆనాడు రైతులకు అలివి గాని హామీలు ఇచ్చి గద్దెనెక్కి ఈనాడు రైతులను రైతులను నిండా ముంచిందన్నారు.ఈనాడు రైతులకు ఇచ్చిన హామీలను మాట తప్పి రైతుల కళ్ళలో నుంచి కన్నీళ్లు కారిపిస్తున్న దుర్మార్గమైన ప్రభుత్వం.ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కరువు. కాంగ్రెస్ అంటేనే కరువు, కుట్ర, నయవంచన, మోసం, దగా.ఆనాడు ఎకరాకు రూ.15000 ఇస్తానని, ఈనాడు సిగ్గు లేకుండా నా చేతకాదు నేను ఎకరాకి రూ.12,000 ఇస్తానని, ఆ ఇచ్చే రూ.12,000 కూడా ఈరోజు రైతు భరోసా కింద ఐదు ఎకరాల లోపు ఉన్నారు రైతులకు కూడా వేయలేని పరిస్థితి. భూమిలేని ఉపాధి హామీ రైతు కూలీలకు రూ.12,000 ఇస్తానని మోసం కౌలు రైతులకు రూ.15000 ఇస్తానని మోసం చేసిందన్నారు.ఇచ్చిన ఆరు గ్యారంటీలలో అర గ్యారెంటీ కూడా అమలు చేయలేని చేతగాని దద్దమ్మ ప్రభుత్వం.పక్క 420 హామీలు ఇచ్చి పక్క 420 గా నిలిచిన రేవంత్ రెడ్డి. ఇంతవరకు ఇందిరమ్మ ఇండ్లు గతి లేదు రేషన్ కార్డులు గతి లేదు పింఛన్లు గతి లేదు నిరుద్యోగులకు మోసం ఉద్యోగులకు మోసం రైతులకు మోసం. మొత్తం అందరికీ పంగనామాలు పెట్టి కేవలం తన పదవి కోసం ఢిల్లీకి మూటలు మోస్తున్నాడు తప్ప రాష్ట్రనికి ఓరుగపెట్టింది పెట్టింది ఏమీ లేదు. ప్రజా పాలన కాదు ఇది రాబందుల పాలన, నిర్బంధాల పాలన ఖబర్దార్ రేవంత్ రెడ్డి నీవిచ్చిన హామీలను మెడలు వంచైనా మా బిఆర్ఎస్ పార్టీ అమలు చేయిస్తుంది అని డిమాండ్ చేస్తూ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతులు దేవేంద్ర రెడ్డి, కుర్వ తిమ్మప్ప, ఉప్పరి దేవేంద్ర, తులసి గౌడ్, కుమ్మరి జమ్మన్న నడిపి రామన్న చాకలి రంగన్న మెడికల్ రాజు, నడిపేన్న, ఉరుకుందమ్మ, పర్వతమ్మ, కోటి, బోయ వీరేష్, నరసింహులు, మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

కేవీపీఎస్ వర్క్ షాప్ ని విజయవంతం చేయండి

- కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు ఏ పరంజ్యోతి



నవ తెలంగాణ- గట్టు

కేవీపీఎస్ వర్క్ షాప్ ని విజయవంతం చేయాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు ఏ పరంజ్యోతి అన్నారు.మండల కేంద్రంలోని కేవీపీఎస్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు ఏ పరంజ్యోతి మాట్లాడుతూ ఏప్రిల్ 1వ తేదీన మంగళవారం రోజు ఐజ చౌరస్తాలో ఉన్న బ్రెస్టార్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కేవీపీఎస్ వర్క్ షాప్ ఉంటుంది. కనక మండలానికి పదిమంది ముఖ్యమైన కార్యకర్తలు రావాలన్నారు. ఈ వర్క్ షాప్‌కి కేవీపీఎస్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. స్కైలాబ్ బాబు ముఖ్యఅతిథిగా హాజరౌవున్నట్టు తెలిపారు.కావున ప్రతి మండలం నుండి ముఖ్యమైన కార్యకర్తలు నాయకులు తప్పకుండా ఉదయం 10 గంటలకు ఐజ చేరుకోవాలి ఆయన తెలియజేశారు. కార్యక్రమంలోని జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రప్ప ,గట్టు మారిన్న తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సరస్వతి ఇంటర్నేషనల్‌లో రంజాన్ వేడుకలు...

నవతెలంగాణ- ఇటిక్యాల

జోగులాంబ గద్వాల్ జిల్లా ఎరవల్లి మండల కేంద్రంలోని ఈ రోజు శనివారం శ్రీ సరస్వతి ఇంటర్నేషనల్ పాఠశాల నందు విద్యార్థులు ఉపాధ్యాయులు పాఠశాల యాజమాన్యంతో కలిసి రంజాన్ వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీ వీర గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.మహనీయుడైన మహమ్మద్ ప్రవక్త ద్వారా దివ్య ఖురాన్ ఆవిర్భవించినది రంజాన్ మాసంలోనే కావడంతో ముస్లింలు ఈ నెలకు అత్యంత ప్రాముఖ్యతనిస్తారన్నారు. రంజాన్ అంటే ఉపవాస దీక్ష మాత్రమే కాదని మనిషిలోని చెడు భావాల్ని, ఆధర్మాన్ని, ద్వేషాన్ని రూపుమాపే గొప్ప పండుగ రంజాన్ అని అన్నారు.ఈ పవిత్రమైన రంజాన్ మాసంలో ఉంటున్న మనందరికీ ఆ అల్లా దీవెనలు మనందరిపై ఉండాలని చెడు వ్యస నాలకు బానిసలు కాకుండా విద్యాభివృద్ధిలో జ్ఞానాన్ని పెంపొం దించుకోవాలని మనమందరం సోదరా సోదరి భావంతో కలిసిమెలిసి ఉండాలని ప్రార్థనలో కోరు కున్నారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీ వీర గోవర్ధన్ రెడ్డి, డైరెక్టర్ శ్రీ వీర శ్రీనివాస్ రెడ్డి, కరస్పాండెంట్ శ్రీమతి మధులిక రెడ్డి, ప్రిన్సిపాల్ నందిని కేని, ఉపాధ్యాయులు సుమయ, జాకీర, రుక్సానా, మైబూబి, ఎండి రఫీ, చిన్న లాలుసాబ్, పీఈటి లాలుసాబ్,నరేంద్ర,ప్రియాంక అధ్యాపక బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



కాయ్ రాజా కాయ్



- ఐపీఎల్ బెట్టింగ్ చేతులు మారుతున్న రూపాయలు
- పట్టించుకొని పాలకులు

నవతెలంగాణ రాజోలి

జోగులాంబ గద్వాల్ జిల్లా రాజోలి పరిధిలో మండల పరిధిలో ఉన్నటువంటి గ్రామాల్లో గత ఆరు రోజుల నుండి (ఐపీఎల్) ఇండియన్ ప్రీమియర్ లీగ్ మొదలు కావడంతో యువత క్రికెట్ ఇరు జట్లపై బెట్టింగ్ ఆడుతున్నారు మరి కొంతమంది సోషల్ మీడియా వేదికగా బెట్టింగ్ నడిపిస్తున్నారు ముక్కు మొహం తెలియని వివిధ యాప్ ల పేరట ఆన్లైన్ బెట్టింగ్లకు పాల్పడుతూ కుటుంబాలలో చిచ్చు పెడుతున్నారు ఒకవైపు పోలీసులు ప్రభుత్వ ఆదేశాల మేరకు అవగాహన కల్పించిన బెట్టింగ్ బాబులకు ఎలాంటి చలనం లేదు.

ఆన్‌లైన్ బెట్టింగ్‌లపై సమాచారం ఇవ్వండి ఎస్సై జగదీశ్వర్



మండలంలో ఎవరైనా ఎక్కడైనా ఐపీఎల్ బెట్టింగ్ కానీ మరియు ఆన్లైన్ బెట్టింగ్ పాల్పడితే చట్టరిత్యం చర్యలు తీనుకుంటావుని రాజోలి మండల ఎస్సై జగదీశ్వర్ నవతెలంగాణ తో తెలి పారు. ఆన్లైన్ బెట్టి ంగ్‌పై నేరు గా డ యల్ 100 కి ఫోన్ చే యాలని ఎసై కోరారు.

5
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నారాయణపేట
ఆదివారం | మార్చి 30, 2025 | www.navatelangana.com

జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

- ఎస్పీ యోగేష్ గౌతమ్



నవతెలంగాణ - నారాయణపేట

ఉగాది పండుగ సందర్భంగా ఎస్పీయో గేష్ గౌతమ్ జిల్లా ప్రజలకు, అధికారులకు, ప్రజా ప్రతినిధులకు విశ్వా వాసు నామ సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది పండుగను ప్రజలంతా ఉత్సాహంగా, ఆనందంగా జరుపుకోవాలని, అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఎస్పీ కోరారు. తీపి, చేదు, కష్ట, సుఖాలు తెలిసిందే జీవితమని, ఆ జీవితంలో ఆనందోత్సాహాలు పూయిం చేందుకు ఉగాది వచ్చిందన్నారు. కుటుంబ సభ్యులతో, బంధు మిత్రులతో సంతోషంగా ఉగాది పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రపంచ మాన వాళికి అన్నం పెట్టే రైతన్నలకు పాడిపంటలతో సిరిసంపదలతో సుఖసంతో షాలతో ఉండా లని ఎస్పీ కోరారు. ప్రజలంతా సంతోషంగా తమ పండుగలను జరుపుకోవాల ని ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

ఘనంగా విశ్వావసు నామ సంవత్సర ఉత్సవాలు



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లా మద్దూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురలో శనివారం విశ్వా వసు నామ ఉగాది ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు కలిసి షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడిని తయారుచేసి విద్యార్థులందరికీ వితరణ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సవిత మాట్లాడుతూ తెలుగు నూతన సంవత్సరం ఉగాదిని అందరూ ఆనందోత్సవాలతో జరుపుకోవాలని,విద్యార్థులు నూతన ఉత్సాహంతో చదివి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా టీడీపీ ఆవిర్భావ వేడుకలు



నవ తెలంగాణ - నారాయణపేట

నారాయణ పేట జిల్లా దామరగిద్ధ మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పార్లమెంట్ నియోజకవర్గ అడ్ హక్ కమిటీ మెంబర్ కందేన్‌పల్లి గ్రామ మాజీ ఉప సర్పంచ్ రాములు యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరించి కేక్ కట్ చేసి ఒకరికొకరు పంచుకున్నారు. రాములు యాదవ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ 1982 మార్చి 29న స్థాపించి తొమ్మిది నెలలకే పార్టీ అధికారంలోకి వచ్చిందని అన్నారు. పటేల్, పట్వారి వ్యవస్థను రద్దుచేసి ప్రజల సౌకర్యార్థం మండలాలను అందుబాటులోకి తెచ్చారన్నారు. తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాల కోసం పుట్టిన పార్టీ, తెలుగువారి ఆత్మ గౌరవాన్ని యావత్ ప్రపంచానికి చాటి చెప్పిన ఏకైక నాయకుడు ఎన్టీఆర్ అని అన్నారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మొగులప్ప, తిమ్మారెడ్డి, వీరన్న గౌడ్, నందు, వేంకటప్ప, నారాయణ, రాజు, కన్యప్ప, బుగ్గప్ప, అంజప్ప, నర్సప్ప, బసప్ప తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

బిజినేపల్లి మండలంలోని గుడ్ల నర్వ గ్రామానికి చెందిన వట్టెం అరవింద్ అనారోగ్యంతో శుక్రవారం మరణించారు.ఈ విషయాన్ని స్థానిక మాజీ సర్పంచ్ మాలిక్ నాయక్ తెలుసుకుని వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో బాల లక్ష్మయ్య, లేట్ల అశోక్, వట్టెం శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

కల్వకుర్తి మండలంలోని జిల్లెల్ల గ్రామంలో శుక్రవారం అనారోగ్యంతో సేవకుల మధు మరణించారు. మృతి విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు మృతుడి కుటుంబాన్ని పరమార్శించి, మృతుడి తల్లి అలివేలకు రూ.3 వేలు ఆర్థిక సహాయం అందించారు. మృతుడి కుటుంబానికి అన్నివిధాలా అందుబాటులో ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, దేవాలయ చైర్మెన్ కొమ్మగోని రవి గౌడ్, మాజీ కో-ఆప్షన్ మెంబర్ బాల్ జంగయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎముక రవి, ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షుడు మహేందర్,యువ నాయకులు పెరుమల్ల శ్రీశైలం, డొక్క జంగయ్య, మొక్తాల బాల్, జంగయ్య, చిక్కొండ శ్రీశైలం, ఎముక మహేష్, ఎముక శ్రీహరి, శివ సాయి, గోపాల్, పరమేష్, కట్ట రమేష్, జంగయ్య, ఆంజనేయులు, చెన్నయ్య, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు సన్నబియ్యం అందించడమే కాంగ్రెస్ ధ్యేయం

నవతెలంగాణ-వెల్దండ

తెలంగాణ ప్రభుత్వం ఉగాది నుంచి పేదలకు రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం అందించడం అభినందనీయమని కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ముదిగొండ రమేష్ అన్నారు. శనివారం నవ తెలంగాణతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో దారిద్ర రేఖకు దిగువనున్న వారికి రేషన్ షాపుల ద్వారా దేశంలో ఎక్కడా లేనివిధంగా సన్నబియ్యం అందజేసి వారి కడుపులోని ఎందుకు రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రజలందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

ఎంపీడీవో కార్యాలయంలో ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మించండి

నవతెలంగాణ-వెల్దండ

రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ హౌస్‌ను ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్మించాలని వెల్దండ మాజీ ఎంపీటీసీ నక్కరకంటి శ్రీనివాసులు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం ఆయన నవతెలంగాణతో మాట్లాడుతూ వెల్దండ మండల కేంద్రంలో విలువైన ప్రభుత్వ స్థలంలో ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మించడం వల్ల భవిష్యత్తులో ప్రభుత్వ భవనాల నిర్మాణాలకు అడ్డుగా మారనుందని ఆయన అన్నారు. కేవలం మోడల్ హౌస్‌గా తీసుకునే నిర్మాణాన్ని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్మిస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ స్థలంలో మోడల్ హౌస్ నిర్మాణం చేపట్టడం వల్ల ఎవరికి ఇలాంటి లాభం లేకపోవడంతో పాటు మరోసారి ఏదైనా ప్రభుత్వ భవనం నిర్మించాలంటే స్థలం లేకుండా పోతుంది అన్నారు. ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు పునరాల జన చేసి విలువైన స్థలాన్ని ప్రభుత్వ భవనాలు నిర్మించేందుకు ఉంచుకోవాలని సూచించారు.

పౌరా హక్కులకు భంగం కలిగించవద్దు : తహసీల్దార్



నవతెలంగాణ - క్రిష్ణా

సమాజంలో ఎవరి హక్కులకూ భంగం కల్గించొద్దని మండల తహసీల్దార్ బి.వెంకటేష్ అన్నారు. శనివారం మండలంలోని ఆలంపల్లి గ్రామంలో పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. పౌర హక్కులకు భంగం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కుల వివక్ష, అంటరానితనాన్ని నిర్మూలించాలని, అన్ని కులాలు, వర్గాల వారు సోదరభావంతో మెలగాలని సూచించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ సురేంద్రబాబు మాట్లాడుతూ, గుడి - బడి అందరికీ సమానమేనని, వాటిల్లోకి ఎవరైనా పోవచ్చని తెలిపారు. సమావేశంలో ఆర్ఐ అమర్నాథ్ రెడ్డి, డీలర్స్ శివరాజ్, మారెప్ప, శివప్ప, గౌరప్ప, సకిరప్ప, వెంకటేష్, తేజ, సురేష్ ఆంజనేయులు ఉన్నారు.

అడుగంటుతున్న భూగర్భ జలాలు

- సాగునీరందక ఎండుతున్న పంటలు

నవతెలంగాణ-వీపనగండ్ల

మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామంలో, జూరాల కాలువ కింద, బోరుబావుల చెరువుల కింద యాసంగిలో సుమారు 2000 ఎకరాల వరకు ఒరిస్సాగు చేయడం జరిగింది. జూరాల సాగునీరు బంధై నెల రోజులు కావడంతో, పాటు బోరు బావులు భూగర్భ జలాలు అడుగంటడంతో రైతులకు సాగునీరు అందక పంటలు కళ్ళముందే ఎండిపోవడం జరుగుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు రైతులు పెట్టి నా పెట్టుబడులు వచ్చే పరిస్థితి తెలియదని, అప్పుల పాలు కావలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం గోపాల్ దీన్నే రిజర్వాయర్కు వారాబంది పద్ధతిన సాగునీరు అందిస్తామని చెప్పడంతో ఆశతో రైతులు పంటలు సాగు చేయడం జరిగింది. పంటలు చేతికొచ్చే సమయానికి సాగునీరు లేక పంటలు సుమారు 50 ఎకరాలు ఇప్పటికే ఎండిపోవడం జరిగింది ఒక ఎకరాలు ఈనెల చివరి వరకు , వందల ఎకరాల్లో వరి పంటలు పూర్తిగా ఎండిపోయి పశువుల మేతగా గొర్రెలకు, మేతగా ఇవ్వాల్సి వస్తుందన్నారు. ఇప్పటికే గుంటి మల్లికార్జున్, గట్టు బేబీ, ముంత శ్రీనివాసులు పంట పొలాలు పశువుల మేతగా ఇవ్వడం జరిగిందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఎకరాకు 30000 ఖర్చుపెట్టి పంట సాగు చేయడం జరిగిందని తీరా చేతికి వచ్చే సమయానికి సాగునీరు అందక పంటలు ఎండిపోయాయని తమకు అప్పులే శరణమని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. యాసంగిలో రైతులు లక్షల రూపాయలు పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేశారు చేతికందే సమయంలో నిరంతకపోవడంతో తమ పంటలను పశువులకు వదిలేయడం జరుగుతుందన్నారు దీంతో యాసంగి వరి పంటలకు సాగునీరు దిన దిన గ మారుతుంది వరుసగా తడులు పెట్టిన మడి పరక మిర్రలు మారుతున్నాయి. పంటకు చేసిన అప్పులు ఇలా తీర్చాలని రైతులు ఆందోళన చేస్తున్నారు గ్రామంలో కొంతమంది



రైతులు రైతులు2,3,5 ఎకరాల పొలంలో వరి పంట ఎకరాకు 10 వేల చొప్పున కౌలుకు తీసుకొని పంటలు సాగు చేయడం జరిగింది చేతికి వచ్చే సమయంలో పూర్తిగా సాగునీరు అందక, బావుల్లో ఉన్న నీరు ఇంకిపోయి ఊరకపోవడంతో పంట మొత్తం ఎండిపోతుంది గింజలు పట్టే దశలో పంట ఉండడంతో లక్షల రూపాయలు ఏమని అప్పుల పాలవుతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల గోవర్ధనగిరి సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేయడానికి రాష్ట్ర పర్యాటక ,ఎక్సైజ్ ,సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు వచ్చినప్పుడు గ్రామ రైతులు పంటలు చేతికి రావడానికి, జూరాల కాలువ ద్వారా రెండు తడులు నీరు అందిస్తే పంటలు చేతికొస్తాయని రైతులు మొరపెట్టుకున్నారు. అప్పట్లో నీటి విడుదలకు కృషి చేస్తామని చెప్పడం జరిగింది కానీ నేటికీ సాగునీరు అధికారులు వదలకపోవడంతో పంటలు ఎండిపోవడం జరుగుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇంటికైనా మంత్రి జూపల్లి కృష్ణారావు జూరాల అధికారులు స్పందించి పది రోజులు సాగు నీరు అందిస్తే రైతుల పంటలు ఎండిపోకుండా ఉంటాయని పేర్కొంటున్నారు ఎండిన వరి పంట పొలాలను రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు పరిశీలించి పంట నష్ట అంచనా వేసి ప్రభుత్వ ప్రకారం గా ఆదుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.



జూరాల సాగునీరు అందక, బోరు బావులు అడుగంటడంతో భూగర్భ జలాలు తగ్గడంతో రైతులు యాసంగిలో చేసిన సాగు చేసిన వరి పంటలు వరి పంటలు ఎండిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.



పెట్టిన పట్టుబడులు రాక అప్పుల పాలు..



గోవర్ధనగిరి గ్రామ శివారులో 5 ఎకరాలు వరి పంటను ఎకరాకు రూ. 10వేల చొప్పున కౌలుకు తీసు కొని 30వేలు చొప్పున పెట్టుబడులు పెట్టి పెట్టినాను తీరా సాగునీరు అందక 3 ఎకరాలు పంట అంతా ఎండిపోవడం జరుగుతుంది. మిగతా 2 ఎకరాలు ఆశించినంత దిగుబడి వచ్చే పరిస్థితి లేదు. లక్షల రూపాయలు అప్పుల పాలు అవుతున్న అధికారులు పంట నష్టం అంచనా వేసి నష్టపరిహారమివ్వాలి.

- కౌలు రైతు శంకర్.

రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి..



గ్రామంలో జూరాల కాలువ కింద, బోరు బావుల కింద సాగు చేసిన వరి పంట చేతికొచ్చే సమయంలో భూగర్భ జలాలు అడుగంటి, సాగు నీరు అందక రైతులు పంటలు పూర్తిగా ఎండిపోవడం జరుగుతుంది. ఎండిన పంటలను రెవెన్యూ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పంట నష్టం అంచనా వేసి ఆదుకోవాలి.

- రవి ప్రసాద్, సీపీఐ(ఎం) గ్రామ కన్వీనర్.

ఎకరావరి పంట ఎండిపోయింది..



యాసంగిలో వరి పంట సాగు చేయడం జరిగిందని జూరాల సాగు నీరు వారాబంది పద్ధతిలో అందుతుందని ఆశతో బోరు కింద సాగు చేయడం జరిగింది. జూరాల సాగునీరు బంద్ కావడం వల్ల పూర్తిగా ఎండిపోయింది. ఎకరాకు 30 వేలు ఖర్చు పెట్టి పంట సాగ చేశా ప్రభుత్వం ఆదుకోవాలి.

- సుదర్శన్ రైతు గోవర్ధనగిరి గ్రామం.

పంటలు పరిశీలించాలని జిల్లా అధికారులు ఆదేశాలు ఇవ్వలేదు..

గోవర్ధనగిరి గ్రామంలో సాగునీరు అందక ఎండిపోతున్న వరి పంటలు రైతులు తమ దృష్టికి తీసుకురాలేదని ఎండిపోయిన పంటలు పరిశీలించాలని జిల్లా ఉన్నతాధికారులు తమకు ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదన్నారు.

- నరేష్, ఏఈఓ.



ఘనంగా ఉగాది ఉత్సవాలు



నవతెలంగాణ - మాగనూర్

జడ్పీహెచ్ఎస్ వడ్వాట్ పాఠశాలలో ఘనంగా ఉగాది ఉత్సవాలు మాగనూరు మండలం వడ్వాట్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉగాది ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గురు రాజారావు వారు ఉగాది విశిష్టతను వివరించారు. విద్యార్థులు ఉగాది గురించి కవితలు చదివి వినిపించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులు అందరూ కలిసి ఉగాది పర్వాదిన శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఉగాది పచ్చడి సేవించారు. అదేవిధంగా మాగనూరు మండల కేంద్రం పోలీస్ స్టేషన్ షీ - టీమ్స్ ద్వారా పాఠశాల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా షీ టీమ్స్ సభ్యులు బాలరాజ్ గారు,చెన్నయ్య గారు, విద్యార్థులకు నిర్భయ చట్టం, ఫోక్సో చట్టం, ముఖ్యంగా ఆడపిల్లలపై జరుగు అఘాయిత్యాలు, అత్యాచారాల సంఘటనలపై ఎదుర్కోవాల్సిన సమస్యలను, బాల కార్మిక చట్టం, మూఢనమ్మకాలు, సైబర్ క్రైమ్, బాల్య వివాహాల చట్టంపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా బాలికలు తమకు ఎదురైన సమస్యలను షీ-టీమ్స్ వారికి ఫోన్ ద్వారా సమాచారం అందించాలని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణ,నైతిక విలువలు పెంపొందించుకొని ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను శ్రద్ధగా విని,చక్కగా చదువుకొని తల్లిదండ్రుల కు, వారి గ్రామానికి మంచి పేరు తీసుకుని వచ్చే విధంగా ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గురు రాజారావు, ఉపాధ్యాయులు వి.భీమ్ రెడ్డి, అమ్మన్న, శ్రీనివాసరావు, రవీందర్ రెడ్డి, గోపాల్, రాజేశ్వరి, నరేందర్ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

అధికార పార్టీలో ఉంటేనే కళ్యాణ లక్ష్మి

- నాయకుల ఒత్తిడితో చెక్కు నిలిపివేసిన అధికారులు
- సీఎం ఇలాకాలో కాంగ్రెస్ నాయకుల ఇష్టారాజ్యం
- న్యాయం చేయాలంటూ బాధితురాలు వేడుకోలు

వంగూరు : అధికార పార్టీలో ఉంటేనే ప్రభుత్వం నుంచి మంజూరయ్యే కళ్యాణ లక్ష్మి పథకం వర్తింప చేస్తామని అధికార పార్టీ నాయకులు పేర్కొంటున్నారు. వివరా ల్లోకి వెళితే.. మండలంలోని తుమ్మలపల్లి గ్రామానికి చెందిన గంట పార్వతమ్మ శంకరయ్య దంపతుల కూతురు శిరీషకు వివాహం చేశారు. కళ్యాణ లక్ష్మి కోసం దరఖాస్తు చేసుకోగా చెక్కు మంజూరు అయింది. ఈ క్రమంలో గురువారం తహసిల్దార్ కార్యాలయం వద్ద లబ్ధిదారులకు అధికార పార్టీ నాయకులు తహసిల్దార్ మురళి మోహన్‌తో కలిసి చెక్కులు పంపిణీ చేశారు. ఈ నేపథ్యంలో చెక్కు తీసుకునేందుకు వచ్చిన పార్వతమ్మకు నాయకులు చివాట్లు పెడుతూ చెక్కు ఇవ్వకుండా పంపించారు. అధికారులు తమ బాధ్యతను మరిచి నాయకులకే వత్తాసు పలకడం చర్చనీయాంశమైంది. తుమ్మలపల్లి గ్రామానికి చెందిన కొందరు అధికార పార్టీ నాయకులు పేదలను ఇబ్బంది పెట్టడం సరికాదని పలువురు మండిపడుతున్నారు. తమకు కల్యాణ లక్ష్మి చెక్కు ఇచ్చి న్యాయం చేయాలని బాధితురాలు పార్వతమ్మ మొరపెట్టుకుంటున్నారు. ఈ విషయంపై తహసిల్దార్ మురళీమోహన్‌ను వివరణ కోరగా పొంతనలేని సమాధానం చెబుతూ తప్పించుకునే ప్రయత్నం చేయడం గమనార్హం.

డీలిమిటేషన్ ప్రక్రియతో అణగారిన వర్గాలకు అన్యాయం

- ధర్మ సమాజ్ పార్టీ, స్టడీ , రీసెర్చ్ టీం రాష్ట ఇంచార్జ్ బి.పుల్లెంల గణేష్



నవతెలంగాణ- ధన్వాడ

డీలిమిటేషన్ ప్రక్రియతో అణగారిన వర్గాలకు అన్యాయం జరుగుతోందని ధర్మ సమాజ్ పార్టీ, స్టడీ , రీసెర్చ్ టీం రాష్ట్ర ఇంచార్జ్ బి పుల్లెంల గణేష్ అన్నారు. మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆధునిక భారతదేశ చరిత్రలో 75 సంవత్సరాల స్వాతంత్ర భారతంలో అణగారిన వర్గాలకు రాజకీయ వాటా పరంగా అన్యాయం జరుగుతూనే వస్తున్నది. నేడు భారతదేశంలో 140 కోట్ల జనాభా ఉండగా అందులో దాదాపుగా 100 కోట్ల పైబడి బీసీ ఎస్సీ ఎస్టీ జనాభా ఉండడం గమనర్హం. ఐతే బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడి స్వాతంత్ర, గణతంత్ర భారతదేశాన్ని సాధించుకొని 75 సంవత్సరాలు పూర్తయిన కూడా దేశంలో ఉన్న అగ్రవర్ణాలకి స్వాతంత్ర, గణతంత్ర ఫలాలు సమద్ధిగా అందాయి తప్ప, అణగారిన వర్గాలకు రాజ్యాధికారంలో సంపదలో భూభాగంలో సమస్త రంగాల్లో జనాభా దామాషా ప్రకారం సమాన వాటా 100 కోట్ల మంది బీసీ ఎస్సీ ఎస్టీ లకు స్వాతంత్ర, గణతంత్ర ఫలాలు సమద్ధిగా దక్కకపోవ డానికి ప్రధాన కారణమన్నారు. స్వాతంత్రానంతరం జనాభాలో అత్యధికంగా 90శాతం ఉన్న అణగారిన వర్గాలు అత్యల్ప 10శాతం ఉన్న అగ్రవర్ణాల కింద పాలితులుగా ఉండటమే. నేడు దేశంలో ప్రధానంగా దక్షిణ భారతదేశంలో డీలిమిటేషన్ ప్రక్రియపై రాజకీయపరంగా తీవ్రమైన చర్చ జరుగుతున్నది. అందుకు ప్రధాన కారణం 2026 లో నియోజకవర్గాల పునర్విభజన జరపాల్సిన సమయం ఆసన్నమైనది కాబట్టి కేంద్ర ఎన్డీఏ ప్రభుత్వం అందుకు సిద్ధం అయ్యే నూతన పార్లమెంట్ భవనంలో 888 సభ్యులు పట్టెల భవన నిర్మాణం చేయడం జరిగిందన్నారు.2002లో వాజ్పేయి ప్రభుత్వం చివరి సారిగా పొడిగించిన డీలిమిటేషన్ ప్రక్రియ మళ్ళీ 2026 లో పూర్తికానుంది.అయితే 2026 లోనే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. కాబట్టి రాబోయే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఎంకే.స్టాలిన్ నేతత్వంలోని డీఎంకే పార్టీ మళ్లీ రెండోసారి గెలవడం కోసం డీలిమిటేషన్ ప్రక్రియపై తీవ్ర చర్చ బిజెపి ఆధ్వర్యంలోని కేంద్ర ఎన్డీఏ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీసుకొచ్చినప్పటికీ, దక్షిణాది లోని ఎన్డీఏ యేతర అన్ని రాజకీయ పార్టీలు కూడా జనాభా ప్రాతిపదికన కేంద్రం ప్రభుత్వం చేయబోయే డీలిమిటేషన్ ప్రక్రియని వ్యతిరేకిస్తున్నాయి.అందుకు ప్రధాన కారణం జనాభా నియంత్రణ చేయడం అన్ని దక్షిణాది రాష్ట్రాలు అమలు చేయగా, ఉత్తరాది రాష్ట్రాలు జనాభాని నియంత్రణలో విఫలమయ్యాయి కాబట్టి జనాభా దామా షా ప్రకారమే కేంద్ర ఎన్డీఏ ప్రభుత్వం నియోజకవర్గాల పునర్విభజన చేస్తే, దక్షిణాది రాష్ట్రాల్లో నేడు ఉన్న 129 సీట్లు నుంచి 164 కి సీట్లు పెరగనున్నాయి. ఉత్తరాది రాష్ట్రాల్లో ఎక్కువ సీట్ల సంఖ్య 684 కి పెరగనున్నాయి. దీని మూలంగా దక్షిణాది రాష్ట్రాల్లో బిజెపి పార్టీకి నామాత్రంగా సీట్లు వచ్చినా ఒక్క ఉత్తరాది రాష్ట్రాల్లోనే ఎక్కువ సీట్లు పొంది ఎన్డిఏ మిత్ర పార్టీలతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశం ఉన్నది. కాబట్టి ఇప్పటికే దేశ అభివద్ధిని దష్టిలో పెట్టుకొని జనాభా నియంత్రణ పాటించిన దక్షిణాది రాష్ట్రాలు దేశ జనాభాలో 18శాతం ఉండి,జిడీపీలో దాదాపు 35శాతం పాలు పంచుకుం టున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం తిరిగి ఇవ్వడంలో సమన్యాయం పాయిందన్నారు.ఉత్తరాది రాష్ట్రాలైన ఉత్తరప్రదేశ్ ,మధ్యప్రదేశ్ ,బీహార్ ,ఇలా బిజెపి, ఎన్డిఏ మిత్ర పార్టీల పాలిత రాష్ట్రాలకి అత్యధిక నిధులు ఇస్తూ, దక్షిణాది రాష్ట్రాలకు ఘోరంగా అన్యాయం చేస్తున్నదని ఆరోపించారు.పెరగబోయే నియోజకవర్గాల్లో పార్టీలకతీతంగా అగ్రకుల నాయకులే గెలుస్తారు కానీ బీసీ సామాజిక వర్గాలకు రాజకీయ రిజర్వేషన్లు లేకపోవడం మూలంగా బీసీల వాటాన్ని కూడా అగ్రకుల నాయకులే ప్రత్యక్షంగా, పరోక్షంగా అనుభవించనున్నారు.రాజకీయ ప్రయోజనాల కోసం దక్షిణాది రాష్ట్రాలకు మాత్రమే అన్యాయం జరుగునుంది అనే అంశాన్ని మాత్రమే కాంగ్రెస్,బిఆర్ఎస్ అగ్రనాయకత్వం ప్రతిపాదిస్తున్నారు. తమిళనాడు రాష్ట్రంలో బీసీల నాయకత్వంలోనే రాజకీయ పార్టీలు, ప్రభుత్వాలు నడుస్తున్నాయి. కనుక అక్కడ సామాజిక న్యాయం ఆదర్శవంతంగా అమల్లో ఉన్నది కానీ తెలంగాణలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో, నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో సామాజిక న్యాయం జనాభా దామాషా ప్రకారం లేదు అందుకు నిదర్శనమే పార్టీలకతీతంగా తెలంగాణ జనాభాలో 5వాతం లేని రెడ్డి సామాజిక వర్గం నుంచి దాదాపు 40 మంది రెడ్డి ఎమ్మెల్యేలు ఉండగా తెలంగాణ సమాజంలో 50శాతం పైగా ఉన్న బీసీ లకు 20 మంది పైబడి ఎమ్మెల్యేలు ఉండడమే గమనర్హం. అయితే ఎస్సీ,ఎస్టీ లకు రాజకీయ రిజర్వేషన్స్ ఉండటం మూలంగా షెడ్యూల్ కులాల,షెడ్యూల్ తెగల సమస్యల పరిష్కారానికి హక్కులు సాధించుకోవడానికి ఆయా కులాల పక్షాన ప్రజా ప్రతినిధులు కొంత మేరకు ఉన్న, బీసీ లకు రాజకీయ రిజర్వేషన్ లేకపోవడం మూలంగా దాదాపు 130 కులాలు ఉన్న బీసీల్లో కొన్ని కులాలే మరి ముఖ్యంగా మున్నూరు కాపు, ముదిరాజ్, యాదవ్స్, గౌడ్స్, పద్మశాలిలు మాత్రమే రాజకీయపరంగా తమ ప్రభావాన్ని చూపగలుగుతున్నారు. అదే భారత రాజ్యాంగ పీఠికలోని ప్రధాన అంశం కానీ అందుకు విరుద్ధంగా నేడు దేశ పాలన కొనసాగుతున్నది. అందుకు ప్రధాన కారణం జనాభాలో 10శాతం ఉన్న అగ్రవర్ణాలు 90శాతం ఉన్న బీసీ ,ఎస్సీ, ఎస్టీ లను పాలించడమే. జనాభా దామాషా ప్రకారమే డీలిమిటేషన్ ప్రక్రియ చేయబడితే దక్షిణాది రాష్ట్రాలకి పార్లమెంట్, అసెంబ్లీ సీట్ల పరంగా అన్యాయం జరుగుతున్నది, కాబట్టి తమిళనాడు రాష్ట్ర ముఖ్యమంత్రి అక్కడ ప్రజలకి పిల్లల్ని ఎక్కువ కనమని సూచన చేస్తున్నారు. కానీ ఆంధ్రప్రదేశ్ లో సామాజిక న్యాయం అమల్లో లేదు అందుకు నిదర్శనమే. అత్యల్ప శాతం ఉన్న కమ్మ కులాల అగ్ర నాయకత్వంలో అత్యధిక జనాభా ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీలు పాలించబడడం కాబట్టి సామాజిక న్యాయానికి కట్టుబడి సమస్త రంగాల్లో సమన పంపిణీ చేసినప్పుడే చంద్రబాబు నాయుడుకి పిల్లల్ని ఎక్కువగా కనమని చెప్పే నైతిక అర్హత ఉన్నది అంతేకానీ సామాజిక న్యాయాన్ని, సమస్త రంగాల్లో సమాన వాటాన్ని జనాభా దామాషా ప్రకారం పంపిణీ చేయకుండా ఎక్కువ మంది పిల్లల్ని కనమని చెప్పే నైతిక అర్హత చంద్రబాబు నాయుడుకి లేదు. జరగబోయే అన్యాయాన్ని అగ్రకుల కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు లేవనెత్తకపోవడమే ఆయ పార్టీలు సామాజిక న్యాయానికి కట్టుబడి లేవని చెప్పడానికి నిదర్శనం. పార్లమెంట్ సీట్లు పెంచాకే మహిళలకి 33శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పిస్తామని ఎన్డీఏ ప్రభుత్వం చెప్పినప్పటికీ మహిళలకి కల్పించబోయే 33శాతం రాజకీయ రిజర్వేషన్లలో అణగారిన వర్గాల మహిళలకు 90శాతం సీట్లు రిజర్వ్ చేయాలి అలా ఎన్డీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన మహిళా రాజకీయ రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయాలన్నారు. అదే పార్లమెంటరీ ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యానికి నిదర్శనం.ఆ దిశగానే డీలిమిటేషన్ ప్రక్రియలో కూడా యుద్ధ ప్రాతిపదికన విప్లవాత్మక మార్పులు చేయాల్సిన బాధ్యత నేడు ఎన్డీఏ ప్రభుత్వంపై ఉన్నది. అప్పుడు మాత్రమే భారతదేశంలో కుల, మత, వర్గ రహిత తారతమ్యాలు లేకుండా సామాజిక రాజకీయ ఆర్థిక సాంస్కృతిక గొప్ప పరివర్తన జరిగి సమసమాజ స్థాపన సాధ్యమవుతాది అనే చారిత్రక సత్యాన్ని అన్ని రాజకీయ పార్టీలు, ప్రభుత్వాలు గ్రహించాలన్నారు.